స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 106 * హైద్రాబాద్ 23-4-1963 మంగళవారము * 4 పేజీలు 7 నయాపైసలు

మే 7 వరకూ పార్లమెంటు సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

లోకసభ బడ్జెట్ సమావేశం మే 7 వ తేదీ వరకూ పొడిగింపబడింది. రాజ్యసభ సమావేశం కూడా మే 7 వ తేదీ వరకూ పొడిగింపబడగలదని తెలుస్తున్నది.

మునుపటి నిర్ణయం ప్రకారం పార్లమెంటు బడ్జెటు సమావేశము మే 4 తో ముగియాల్సిఉంది.

పాక్ సుప్రీం కోర్టుకు కర్నల్ భట్టాచార్జీ అపీలు

ఢాకా, ఏప్రిల్ 22: పాకిస్థాన్ నిర్బంధంలో ఉన్న భారత సైనిక అధికారి కర్నల్ జి. ఎన్. భట్టాచారి తరఫున నేడు పాకిస్థాన్ సుప్రీము కోర్టులో ప్రత్యేక అపీలు దాఖలు చేయబడింది. పాకు అధ్యక్షుడు నాలుగేళ్లు, తూర్పుపాకిస్థాన్ గవర్నరు నాలుగేళ్లు భట్టాచార్జీకి విధించిన శిక్షను మాఫీ చేశారు కాబట్టి 8 సంవత్సరాల శిక్ష మాఫీ అయినట్లేనన్న శ్రీ భట్టాచార్జీ వాదనను తూర్పు పాకిస్థాన్ హైకోర్టు ఫిబ్రవరి 1 న త్రోసిపుచ్చివుంది. నిన్న భట్టాచార్జీ భార్య ఆయనను జైలులో కలిసి మాట్లాడింది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఎ. ఐ. డి.) ఆధ్వర్యాన ఇండియాలో వివిధ వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలలో పనిచేస్తున్న అమెరికన్ సాంకేతిక నిపుణుల సభను కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామసుభాగ్ సింగ్ ప్రారంభించారు. ఇండియాలో యు. ఎస్. ఎ. ఐ. డి. వ్యవసాయ కార్యక్రమాల అధిపతి రే జి. జాన్సన్ అధ్యక్షత వహించారు. సభలో ప్రసంగించిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి కూడా చిత్రంలో ఉన్నారు.

కొండప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధికై సమగ్రపథకం

దేశరక్షణావసరాల దృష్ట్యా కూడా ఆవశ్యకమని కేంద్ర మంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్ సూచన

నగరిలో అమెరికావ్యవసాయ నిపుణుల గోష్ఠి ప్రారంభం

(మా. వి.) హైదరాబాదు, ఏప్రిల్ 22

దేశంలో ఏర్పడిన అశాంతర పరిస్థితి దృష్ట్యా సరిహద్దులలో సైనికులు తమ ఆహార అవసరాలను స్థానిక కొండ ప్రాంతాల నుండే పొందడానికి, సాధారణార్థికాభ్యున్నతి దృష్ట్యా కొండ ప్రాంతాలలో అధికవ్యవసాయోత్పత్తి సాధనకు దేశములో ఉన్న 2.5 లక్షల చదరపు మైళ్ళ కొండప్రదేశాలలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన సమగ్రపథకం ఆలోచించబడాల్సి ఉందని కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్ నేడు పేర్కొన్నారు.

నేటి ఉదయం రిట్జు హోటల్‌లో అమెరికా సహాయతా కార్యక్రమం క్రింద భారతదేశంలో పనిచేస్తున్న అమెరికా వ్యవసాయాధికారుల గోష్ఠి చర్చలను డా॥ రాంసుభాగ్ సింగ్ ప్రారంభించారు.

దేశంలో కొండ ప్రదేశాలందు సాంఘికార్థిక సర్వే జరిపి ఆ ప్రదేశాలలో వ్యావసాయికోత్పత్తుల అభివృద్ధికి ఒక సమగ్రపథకం రూపొందించడం ముఖ్యమని డా॥ రాంసుభాగ్ సింగ్ ఈ సందర్భంగా సూచించారు.

దేశంలో ప్రకృతి వైపరీత్యాలవల్ల జనాభా పెరుగుదలవల్ల వ్యావసాయికోత్పత్తి ఫలితాలు అంతగా గమనీయముగా ఉన్నట్లు తోచక పోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ప్రణాళికాత్పూర్వం కన్న మొదటి ప్రణాళికా సమయంలోను ఆ పిమ్మట రెండో ప్రణాళికలోను క్రమంగా వ్యవసాయోత్పత్తులు పెరిగాయని ఆయన వివరించారు. మూడో పంచవర్షీయ ప్రణాళిక తొలి రెండు సంవత్సరాల్లోను 80 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించబడినట్లాయన తెలిపారు ఈ అధికోత్పత్తి ఆవశ్యకతకైన దురాక్రమణ పరిమాదులవల్ల మరింత పెంచి దన్నారు.

వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు గాను మైనర్ ఇరిగేషన్‌ను 50 శాతం పెంచడానికి జాతీయాభివృద్ధి మండలి నిరయించిన అంశాన్ని డా॥ రాంసుభాగ్‌సింగ్ ప్రస్తావించారు. వరి గోధుమ మున్నగు ప్రధాన ఆహార ధాన్యాలఉత్పత్తి అభివృద్ధికయి చేపడుతున్న సాంద్ర వ్యవసాయి పథకాలను పేర్కొని ఆయన కాయధాన్యాల ఉత్పత్తి నిమిత్తం కూడా సాంద్ర వ్యవసాయానికయి 100 జిల్లాల్లో కృషి కావించాలని తలపెట్టబడినట్లుచెప్పారు. కోళ్లపెంపకం కృషినికూడా పేర్కొని అయిశాకీయత్తున కోడిగ్రుడ్డ ఉత్పత్తి మార్కెటింగ్ అభివృద్ధి కేంద్రాలు దేశంలో 16 వరకూ స్థాపించతలపెట్టినట్లు తెలిపారు. వీటిలో 7 కేంద్రాలు శాస్త్రాలలో సేనల అవసరాల కోసం, మిగిలిన 9 కేంద్రాలు పౌరులతో రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన సత్వరం సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయమై పనిచేస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 42 లక్షల ఎకరాల సేద్యయోగ్యమైన భూమి పడావుగా ఉంది. దాన్ని సేద్యం క్రిందికి తేవడానికై భారియంత్ర సామగ్రి అవసరంగా ఉన్నదని పంటలకు పట్టేకీటకాల బెడదను తొలగించి పంటల రక్షణ పథకం అమలు పరచడానికి కూడా యాంత్రిక పరికరాలు కొరతగా ఉన్నాయనీ శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. సాంద్ర వ్యవసాయ పథకం అమలులోఉన్న ప్రదేశంలో 36 శాతం రాలుబడి పెంచినట్లు గమనించబడిందనీ యీ సాంద్ర వ్యవసాయ పథకం 10 జిల్లాలకు విస్తరింపబడనున్నదనీ ఆయన తెలిపారు.

రాష్ట్రంలో పశుసంవర్ధన, మత్స్య పరిశ్రమ రంగాల్లో తలపెట్టబడిన అభివృద్ధి కార్యక్రమాలనుకూడా ఆయన తమ ప్రసంగంలో వివరించారు.

57 మంది అమెరికన్ వ్యవసాయాధికారులుపాల్గొంటున్నయీగోష్ఠి సమావేశాలు నగరంలో 26 వ తేదీ వరకూ సాగుతాయి. భారతదేశ వ్యవసాయాభ్యున్నతికి అమెరికా సహాయ వినియోగం ఫలితాలు సమీక్షించబడి నూతన నిర్ణయం వైకొనబడగలవు.

ఢిల్లీలోని అమెరికా సహాయతా కార్యక్రమవ్యవసాయ విభాగం అధిపతి రే. జి. జాన్సన్ గోష్ఠి సమావేశ వివరాలను తెలియజరిచారు.

వినియోగంకొనసాగుతూ ఉండేశించబడ్డాయి.

రైతాంగానికి మేలిరకం పరికరాలను అందజేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా యీ పరికరాల్లో అభివృద్ధి సాధన కృషికయి 12 పరిశోధన-శిక్షణ కేంద్రాలను ప్రభుత్వం యేర్పాటు చేసినట్లుకూడా కేంద్ర వ్యవసాయ మంత్రి తెలియజేశారు. స్వల్పవ్యవధిలో అధికోత్పత్తి సాధన నిమిత్తం దీర్ఘకాల పథకాలను తగ్గించాలని భవన నిర్మాణాలమీద చేసేవ్యయాన్ని వ్యవసాయ రంగానికి మళ్ళించాలనీకూడా రాష్ట్రాలకు అదేశ ఇవ్వబడినట్లా యన పేర్కొన్నారు. సైనికావసరాలకు అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాలలో 14500 ఎకరాలందు కాయగూరలు పండించబడుతున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు.

వ్యవసాయ రంగంలో ఇండియా అవసరాలను సాధించుకోడానికి లభిస్తున్న అమెరికా సహాయాన్ని డా॥ రాంసుభాగ్‌సింగ్ అభినందించారు.

శ్రీ బలరామిరెడ్డి ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి అమెరికా వ్యవసాయాధికారుల గోష్ఠి సమావేశంలో స్వాగతోపన్యాసమిస్తూ వ్యవసాయ రంగాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని సమీక్షించారు. వ్యవసాయ రంగంలో పంటపొలాల విస్తీర్ణాన్ని పెంచే అవకాశం భౌగోళిక పరిస్థితులవల్ల ఉండదు కాబట్టి ఎకరంరాలుబడిని అభివృద్ధిపరచడమే కర్తవ్యమనీ దానికయి యాంత్రిక వ్యవసాయ విధానం అమలునకు పూనుకోడానికయి విదేశీమారకద్రవ్య లోపం ప్రధాన సమస్య అవుతున్నదని శ్రీ బలరామిరెడ్డి ప్రస్తావించారు. వ్యవసాయ రంగంలో ఆర్థికస్థిరత్వం సాధించడానికి సంపత్తి భీమా పథకం అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, వివిధ రంగాల్లో పరిశోధనలు సాగించి వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు 206 లక్షల రూపాయలు కేటాయించబడిన శక్తిమాన్ శకటము లోపభూయిష్ఠముగా లేకపోవడానికారణ్యాభివృద్ధిస్కీముకై సప్లయిచేసిన ట్రాక్టర్లుకూడా లోపభూయిష్ఠముగా ఉన్నవా అయినచో ప్రభుత్వము ఈలోపాల నివారణకు ఏ చర్యల తీసుకుంటున్నదని హౌస్. బి. కామాన్ ప్రశ్నించారు.

శ్రీ రఘురామయ్య శక్తిమాన్ శకటాల గూర్చి తెలుసుకోవడానికి కొంత వ్యవధి కావాలన్నారు; రక్షణ శాఖ సరఫరాచేసిన ట్రాక్టర్ల లో కొంత లోపం ఉందెనని అది సరిదిద్దబడినదని తెలిపారు.

మూడవ ప్రణాళిక యొక్క మొదటి రెండు సంవత్సరాలలో సైన్యానికి సరఫరా చేయబడిన శకటాలు చాలలేదు. వెలకు నాల్గువందల శకటాలనుసైన్యానికి సరఫరా చేయాలని లక్ష్యం పెట్టుకొనబడినది. ట్రాక్టర్ల నిర్మాణంలో ట్రక్కుల విడిభాగాల తయారీలో సివిల్ విభాగంలోని పరిశ్రమల సహాయం తీసుకోవాలని నిర్ణయింపబడినది.

నిర్నిబంధంగానే అమెరికా సహాయం

కాశ్మీరులాంటి సమస్యలతో ముడి ఏమీలేదని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కాశ్మీరు సమస్యలాంటి అంశాల దృష్టిలో ఉంచుకొని భారత దేశానికి యునైటెడ్ స్టేట్సునుండి సైనిక సహాయం ఇవ్వబడటము లేదని రక్షణమంత్రి వై. బి. చ్యవన్ నేడు లోకసభలో తెలిపారు.

కాశ్మీరు సమస్యతో ముడిపెట్టి ఆయుధ సహాయాన్ని ఇవ్వదలచినచో అవసరములేదని భారత ప్రభుత్వము యునైటెడ్ స్టేట్సుకు స్పష్టంచేసినదా? అని ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నించారు.

చ్యవన్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇట్టి సమస్యల దృష్టిలో పెట్టుకొనిగాని లేక ఏ ఇతర పద్ధతులతోగాని యునైటెడ్ స్టేట్సు మనకు సైనికసహాయాన్ని ఇవ్వడము లేదన్నారు, "యోగ్యతాయోగ్యతల జట్టే ఈసహాయము ఇవ్వబడుతున్నది. వాషింగ్‌టన్‌లో ప్రస్తుతము కల మన ప్రతినిధి వర్గము ఈ సహాయపు వివరాల చర్చిస్తున్నది" అని గూడా వీరు చెప్పారు.

తొలుత రక్షణమంత్రి డాక్టరు సింఘ్వి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ మన దేశానికి ఈమధ్య వచ్చి వెళ్ళిన యు. ఎస్. కామన్ వెల్తు దేశాల సమష్టి ప్రతినిధివర్గము నివేదిక భారత ప్రభుత్వానికి అందలేదని తెలిపారు, ఈ ప్రతినిధివర్గము తమ దేశాల ప్రభుత్వాలకు కొన్ని సూచనలు చేసినటుల పత్రికలలో వార్తలు తాము చూచామన్నారు.

కాశ్మీరు సమస్యా పరిష్కారానికి ఆశాభావాన్ని చూపగల క్రొత్త ప్రతిపాదన ప్రధాని నెహ్రూ చేయనిదియునైటెడ్ స్టేట్సు సూపర్ సానికు విమానాల సరఫరాచేసే ప్రసక్తే ఉంపిదని వాషింగ్‌టన్ పోస్టు పత్రికలో ప్రచురితమైన వార్తను డాక్టరుసింఘ్వి ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈవ్యవహారాన్ని గూర్చి సరైన సమాచారాన్ని గ్రహించడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదా అని అడిగారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో శకటాల ఉత్పత్తి

వివిధ సైనిక శకటాలకు అవసరమైన విడిభాగాల ఉత్పత్తి మన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో 1964లో 68 శాతానికి పెరుగుతుందని 1965-66 వరకు 77 శాతమువరకు పెరుగుతుందని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి కె. రఘురామయ్య నేడు లోకసభలో తెలిపారు.

పి. సి, బారువా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ క్రొత్త సామగ్రి మాత్రము విదేశాలనుండి దిగుమతిచేసుకోవలసిన అవసరము సాధారణముగా ఉంటుందన్నారు.

మూడు, నాలుగు సంవత్సరాల క్రిందటి రూపొందించబడిన శక్తిమాన్

బద్వేలు నుండి కాంగ్రెసు విజయం

స్వతంత్ర పార్టీ పరాజయం: కమ్యూనిస్టుకు డిపాజిట్ నష్టం

హైద్రాబాదు, ఏప్రిల్ 22

కడపజిల్లా బద్వేలునియోజక వర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి 2 వేల పైచిలుకు ఓట్ల మెజార్టితో గెలిచారు.

కాంగ్రెసు గెలుపుతో ఈ స్థానాన్ని స్వతంత్ర పార్టీనుండి కాంగ్రెసు కైవసం చేసుకున్నదన్నమాట. ఇక్కడ కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ మల్లారెడ్డికి డిపాజిటు కూడా దక్కలేదు. వివరాలు ఇవి:

ఓటర్లు 64972, పోలయిన ఓట్లు 36862, చెల్లనిఓట్లు 957; శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి (కాం) 17899, శ్రీ వి. వెంకటరమణ (స్వతంత్ర) పార్టీ) 15760, శ్రీ జి. మల్లారెడ్డి (కమ్యూ) 2246.

జగిత్యాలలో ఓట్ల లెక్కింపునకు అవరోధం

జగిత్యాల నియోజక వర్గం ఉపఎన్నికలో కూడా ఓట్ల లెక్కింపు నేడే ప్రారంభమైంది గాని తీవ్రమైన వడగండ్ల తుఫానువల్ల ఓట్ల లెక్కింపు పనికి అవరోధం ఏర్పడినట్లు యీ రాత్రి యిక్కడికి వర్తమానం చేరింది.

మళ్లీ యుద్ధం జరిగితే తానే రంగంలో దూకుతానని ప్రిన్స్ సౌవన్న ఫౌమా

వియంటైన్, ఏప్రిల్ 22

జార్ మైదానంలో మళ్ళీ యుద్ధం ప్రజ్వలించి కమ్యూనిస్టు పాథెట్ లావోదళాలు తటస్థదళాలను పారద్రోలజూస్తే స్వయంగా తానే యుద్ధరంగంలో ప్రవేశిస్తానని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా కావించిన ఒక ప్రకటన నేడు ఇక్కడ విడుదల అయింది. లావోస్ సంవత్సరాది పండుగనాడు గత వారంలో ఆయన యీ ప్రకటన చేశాడు.

ప్రిన్స్ సౌవన్నవాగ్‌తో సప్రదింపులు జరిపి తాత్కాలిక సంధి కుదుర్చుకొన్న ప్రిన్స్‌సౌవన్నఫౌమా నిన్ననే జార్ మైదానం నుండి తిరిగి వచ్చాడు.

జార్ మైదానము విమానాశ్రయం తటస్థసేనల వశంలోనే ఉంది. అక్కడి నుండి జనరల్ కాంగ్లీ తన దళాలను తిరిగి సమీకరించుకొంటున్నట్లు తెలుస్తున్నది. జనరల్ కాంగ్లీ కూడా నేడే వియంటైన్‌కు వచ్చాడు. తాను కూడా యుద్ధవిరమణ సంధిని మన్నిస్తానని ఆతడు ప్రకటించాడు.

లావోస్ పోరాటం ఆంతరంగిక వ్యవహారం

పాథెట్‌లావో- తటస్థవర్గాల మధ్య జార్స్‌మైదానంలో జరిగిన పోరాటం "ఆంతరంగిక వ్యవహారముగా" తానూ ప్రధాన మంత్రి ప్రిన్స్ సౌవన్నఫౌమా ఏకగ్రీవముగా అంగీకరించామని లావోస్ డివ్యూటీ ప్రధాని ప్రిన్స్ సౌఖన్నోవాగు గతరాత్రి అన్నారు. జార్ మైదానములో శాశ్వతముగా అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ ప్రతినిధుల్ని నిలుపాలన్న సౌవన్నఫౌమా ప్రతిపాదనను ఆయన నిరాకరించారు.

కమ్యూనిస్టు! అనుకూల పాథెట్ లావోకు కూడా ఈయన నాయకుడన్న విషయము పాఠకులెరిగినదే.

జనరలు కాంగ్లీయొక్క తటస్థ సేనల వశంలో వామపక్ష రాయలిస్టు దళాలు "జోక్యము" కలుగజేసుకున్న ఫలితముగా ఈపోరాటము ప్రారంభమైందనిప్రధానమంత్రిసౌవన్నఫౌమా అంగీకరించినారని ప్రిన్స్ అన్నారు.

ఈరెండు దళాల మధ్య సమైక్యతను నెలకొల్పడానికై తగు మార్గాలు అన్వేషించేందుకు తానూ ప్రధానీ త్వరలో తిరిగి సమావేశము కావడానికి అంగీకరించినట్టు ఆయన చెప్పారు.

చాగ్లా - హోం చర్చలు

తక్షణమే లావోస్‌లో యుద్ధ విరమణ సంధి కుదరాలనీ జార్ మైదానముతో సరిగా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ కృషిసాగే అవకాశం ఇవ్వబడాలనీ భారత ప్రభుత్వం స్పష్టపరుస్తున్నట్లు నేడు వెల్లడైంది. భారత సైన్య కమిషనర్ శ్రీ ఎం. సి. ఛాగ్లా నేడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డు హోంను కలిసి ఈ విషయాలపై 45 నిమిషాలు చర్చించినట్లు లండన్ నుండి తెలిసింది.

హారిమన్ - కౌల్ చర్చలు

లావోస్ పరిస్థితిపై అమెరికా ప్రతినిధి ఆవరిల్ హారిమన్ నేడు ప్యారిస్‌లో ఫ్రెంచి విదేశాంగమంత్రి కౌల్ డిమర్విల్‌తో చర్చలు జరిపిన అనంతరం మళ్ళీ 14రాజ్యాల జెనీవా సమావేశం జరిపించాల్సిన అవసరం లేదని ఒక ప్రకటన చేశాడు. నేటి ఉదయము ప్యారిస్‌చేరిన హారిమన్ రేపులండన్‌కు వెళ్ళాడు.

అస్సాంలో తుఫాను మృతులు

గౌహాతి, ఏప్రిల్ 22

అస్సాంలోని గోల్పారా జిల్లాలో గత శుక్రవారమునాడు సంభవించిన తుఫానులో గాయపడిన వారియందు మరో 17మంది చనిపోవడంతో ఒక్క అస్సాంలోనే తుఫాను మృతులసంఖ్య 101కి పెరిగింది. గాయపడినవారిలో మరో 40మంది పరిస్థితి ఆందోళనకరముగా ఉన్నట్లు ఆర్థిక మంత్రి ఫకృద్దీన్ అలీ తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ పి.సి.సేన్ ఒక ప్రకటన చేస్తూ కూచ్‌బిహార్ ప్రాంతములో తుఫానుదెబ్బకు మృతుల సంఖ్య 29కి పెరిగిందని తెలిపారు.

కాగా మొత్తం తుఫాను మృతుల సంఖ్య 130 అయింది.

కొండప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధికై సమగ్రపథకం

(పై వార్త తరువాయి)

నిర్బంధ పొదుపు బిల్లులో మార్పులు

బిల్లు ప్రవేశపెడుతూ శ్రీ మురార్జీ ప్రకటన: సూపర్ లాభాలపన్ను బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కేంద్రార్థిక మంత్రి ఇదివరలో ప్రకటించిన మినహాయింపులతోపాటు సూపర్ లాభాల పన్నుబిల్లును నేడు లోకసభ ఆమోదించింది. ప్రతి యేటా వచ్చేలాభాల మధ్య పెద్దతేడాలుంటే ఈ పన్ను వర్తించకుండా శ్రీ మురార్జీ మినహాయింపు ప్రకటించి ఉన్నారు. సూపర్ లాభాలపన్ను సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ ఎస్. జి. రంగా ఓటింగ్ కోరగా బిల్లుకు అనుకూలముగా 111ఓట్లు ప్రతికూలముగా 15 ఓట్లు వచ్చాయి.

బిల్లుపై చర్చకు జవాబిస్తూ శ్రీ మురార్జీదేశాయి పారిశ్రామికరంగము విస్తరించడము ద్వారా దేశపారిశ్రామికీకరణకు తోడ్పడే ఉద్దేశముతోనే బిల్లులో మినహాయింపులు ప్రకటించబడ్డాయని తెలిపారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ పారిశ్రామిక శక్తుల ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయి మినహాయింపులు ప్రకటించిందని చేసిన ఆరోపణ నాయన ఖండించారు. స్వతంత్రపార్టీ, జనసంఘములు సూపర్ లాభాల పన్నుబిల్లును వ్యతిరేకించాయి.

బిల్లు రెండో పరిశీలన సందర్భంగా కాంగ్రెసుసభ్యుడు శ్రీ వి. బి. గాంధీ ఈబిల్లు అసాంతర పరిస్థితికి సంబంధించినది మాత్రమేనన్న సవరణతెచ్చారు డిప్యూటీ మంత్రిణి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఆశాల వ్యవధి నిర్ధారణకూడదని పరిశ్రమలకు అవరోధముగా బిల్లు ఉద్దేశించబడలేదన్నఆర్థికమంత్రి ప్రకటనను విశ్వసించాలనీ కోరిన పిదప సవరణ ఉపసంహరించుకోబడింది.

నిర్బంధ పొదుపు బిల్లులో మార్పులు

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ నేడు లోకసభలో నిర్బంధ పొదుపు బిల్లును ప్రవేశ పెడుతూ కొన్ని మార్పులు ప్రకటించారు. విదేశాలలో నమోదైఉన్న విదేశీ కంపెనీల శాఖలు ఇండియాలో ఉంటే వాటిలోని సిబ్బందికి కూడా యీనిర్బంధ పొదుపు పథకం ఇప్పుడు వర్తించాల్సి ఉంటుంది. ఆదాయము పన్ను చెల్లించే వ్యక్తులు లేదా కొందరు వ్యక్తులు కూడిన సంస్థలక్రింద పనిచేసేవారికికూడా ఈబిల్లు అంశాలు వర్తించేట్లు సవరించబడింది. ఆదాయం పన్ను చెల్లించే అవసరము లేకుండా వృత్తిపన్ను, వ్యాపారపన్ను చెల్లించే వారికి ఈబిల్లు వర్తించదు. భూమిపైగాని ఏదైనా ఆస్తిపైగల సంయుక్త యాజమాన్యము ఉన్నవారికి బిల్లు వర్తింపజేస్తూ సవరణ తలపెట్టబడింది. రూ. 1500 ఏటా పొందే పింఛను దార్లు నిర్బంధముగా పొదుపు చేయనవసరములేదు, ఆదాయము పన్ను కట్టే పింఛనుదార్లు మాత్రం పొదుపు నిధికి కట్టి దానిపై అదనపు సర్చార్జి రిబేటు పొందవచ్చు. భూమి శిస్తు చెల్లింపు ఆపబడినా, తగ్గింపబడినా, రద్దు అయినా ఈబిల్లు అంశాలుకూడా అలాగే మార్పులకు గురయ్యేట్లు సవరణ చేపడింది. ఆదాయపు పన్నుచెల్లించని ఆస్తిపరులుకూడా ఇప్పుడీబిల్లు ప్రకారము పొదుపు నిధికి చెల్లించాల్సి ఉంటుంది. రైతులైతే పొదుపునిధికి చెల్లించే సంవత్సరములో చెల్లించే భూమిశిస్తులో సగము మొత్తము పొదుపునిధికి చెల్లించాలి. ఆస్తిపన్నులో 12 న్నర శాతము పొదుపునిధికి చెల్లించాల్సిరాగలదు కూడా.

ప్రధాని నెహ్రూకు చౌ సరికొత్త లేఖ

పెకింగ్ ఏప్రిల్ 22

చైనాప్రధానిచౌఎన్‌లై ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై ప్రధాని శ్రీ నెహ్రూకు మరోఉత్తరం వ్రాశారని అభిజ్ఞవర్గాలద్వారాతెలుస్తున్నది. ఇది ప్రధాని నెహ్రూ మాస్కో బదలేదిన వ్రాసినలేఖకు సమాధానమట.

ఈ లేఖ పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి డా॥ పి. కె. బెనర్జీకి అందచేయబడింది. దీనిలోని అంశాలు ఏమిటో వెల్లడిచేయబడలేదు. నిన్నరాత్రి అలీనదేశాలకు ఇచ్చినవిందులో సరిహద్దుసమస్యపై చైనాప్రధానిచేసిన ప్రసంగధోరణిలోనే ఈ లేఖ ఉన్నదని తలచబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు ఈ నెలకు 8 వేల టన్నుల చక్కెర

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నెలసరి కోటా పద్ధతిని ఏప్రిల్ 15 నుండి మే 15 వరకూ వాడకానికై కేంద్రం 8 వేల టన్నుల చక్కెరను కేటాయించింది.

రాష్ట్ర ప్రభుత్వం యీ చక్కెరను జిల్లావారీగా కేటాయించి జిల్లాల్లోకు చక్కెర వ్యాపారులను నామినేట్ చేయాల్సిందిగా రాష్ట్రాలను కోరుతుంది. ఈ బాధ్యత రిటైల్ వ్యాపారులకు ఇవ్వబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర ఫ్యాక్టరీ ధర క్వింటలుకు రు. 109.85 గా నిర్ణయింపబడింది. ఈ ధరపై టారు వ్యాపారస్తులు చెల్లించేదానా వ్యయం, స్థానిక పన్నులు మరుగురు రూపాయికి మించకుండా లాభము చిల్లరవర్తకుల లాభం, ఇతర ఖర్చులు వేసుకొని చిల్లర ధర నిర్ణయించబడుతుంది. జిల్లాల్లో చక్కెర చిల్లర ధరను కలెక్టరు నిర్ణయిస్తారు.

నగరంలో చక్కెర మాయం

నగరంలో కొందరు వ్యాపారస్తులు చక్కెర అమ్మడం లేదు. కొందరు అధికధర ధరలు చెబుతున్నారు. క్వింటల్ రు, 115.40 లు ఉన్న చక్కెర ధర ఇప్పుడు రు. 140 వరకు పెంచబడింది. కొన్ని హోటళ్ళలో టీ వెల తదనుగుణముగా 15 న. పై. లకు పెంచారు.

వారం పది రోజులలో పరిస్థితి మెరుగవుతుందని లోకసభలో హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

వారంపది రోజులలోగా పంచదార పరిస్థితి మెరుగు కాగలదని ఆహారశాఖ ఉపమంత్రి ఎ. ఎం. థామస్ నేడు రాజ్యసభకు హామీ ఇచ్చారు.

పంచదార నిల్వలు అధిక ధరలగూర్చి వేయబడిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ పంచదార కొరతకు ఉత్పత్తి అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని మెరుగు పరచడానికి అవసర చర్యలు తీసుకొనడానికి అధికారం అప్పగించారని శ్రీ థామస్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని అదుపు చేయగలవన్నారు.

దిగుమతి నిబంధనలు కొద్దిగా సడలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

గత అక్టోబరు-మార్చి కాలానికి అనుసరింపబడిన దిగుమతి విధానంకన్న కొంతసడలింపు ప్రాతిపదికతో 1963-64 సంవత్సరానికి దిగుమతి విధానం నేడు వెల్లడించబడింది. దిగుమతి చేసుకోదగిన వస్తువుల సంఖ్య 91నుండి 120కి పెంచబడింది, అలాగే మొదటి ఆరునెలలలో దిగుమతి విలువ 11.30 కోట్లనుండి 12.96 కోట్లకు పెంచబడింది.

గత ఆరునెలలలో పూర్తిగా నిషేధింపబడిన విదేశీ లిక్కర్ దిగుమతి యిప్పుడు అనుమతింపబడి ప్రఖ్యాత వ్యాపారసంస్థలు మొదటిఆరునెలలలో 7 లక్షల విలువ మేరకు విదేశీ లిక్కరు దిగుమతి చేసుకోవచ్చునని ప్రకటింపబడింది.

ఎయిడ్ ఇండియా క్లబ్‌వారు ఏప్రిల్ 30, మే 1 తేదీలలో వాషింగ్టన్‌లో సమావేశమై ఇండియాకు ఇవ్వదలిచే పరపతి ధనము మీద ఆధారపడి దిగుమతి విధానం మరింత సడలించబడే అవకాశమున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. విదేశీద్రవ్య పరిస్థితిని బట్టి ఏడాది లైసెన్సుల నుంజూరీ విధానాలు మరో నెలలోగా ప్రకటించబడగలవు. ఏడాది లైసెన్సులయిన ఆరేసి నెలల పద్ధతిపై రెండు దఫాలుగా వినియోగానికి వస్తాయి.

నేటి సాయంత్రం ఈ దిగుమతి విధానాన్ని లోకసభలో శ్రీ మనూభాయిషా, రాజ్యసభలో నిత్యానంద కానుంగో ప్రకటించారు.



పంజాబ్‌లో కొందరు అకాలీల అరెస్టు

ముఖ్యమంత్రి కైరాన్ సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఈ మధ్య జరిగిన అకాలీల అరెస్టులను పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ సమర్థించారు.

నిన్న రోహతక్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరదలిచిన అకాలీ శాసన సభ్యుల ఇండ్లముందు కొందరు అకాలీలు సత్యాగ్రహం చేస్తారనడం శాంతికి భంగాన్ని కల్గించే చర్యఅని ఇట్టి శాంతి భంగకర చర్యల ప్రభుత్వము సహించబోదని ప్రతాప్ సింగ్ కైరాన్ స్పష్టం చేశారు. ఇట్టివ్యక్తులు ఎవరయిననుసరే జైళ్లలో వేయబడుతారన్నారు.

నిరశన దీక్షలు ప్రజాస్వామికంలేక శాంతియుతం కాజాలవన్నారు వీరు.

బొంబాయికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక

బొంబాయి, ఏప్రిల్ 22

రెండురోజుల మకాంపై ప్రత్యేక విమానములో ఢిల్లీ నుండి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ యిక్కడికి వచ్చారు.

రాష్ట్రపతికి శాంతాక్రజ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ విజయలక్ష్మిపండిత్ ముఖ్యమంత్రి ఎమ్. ఎస్. కన్నమ్‌వార్ బొంబాయి మేయర్ బర్దూక్‌వాలా షరీఫ్ ఆర్. పి. ఖాడేల్‌వాలా ఇతర మంత్రులు ఉన్నత పౌర సైనిక అధికారులు స్వాగతం చెప్పారు.

కొత్తరైల్వేమండలంలో విజయవాడ, వాల్తేరు చేర్చనందుకు తెన్నేటి విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలకువిని యోగకలిగించే విధంగా రూపొందించ దలచిన ప్రత్యేక రైల్వే మండలం పరిమితిలో విజయవాడ డివిజన్, వాల్తేరును చేర్చుకోపోవడం పట్ల శ్రీ తెన్నేటి విశ్వనాథం విచారాన్ని వ్యక్తపరిచారు.

ఇదే నిజమైన ప్రతిపాదన అయితే, నూతన మండలాన్ని ఏర్పాటుచేయాలన్న ఉద్దేశ్యమే సిద్ధించదని ఆయన అన్నారు.

గడ్డిఅన్నారములో వివేకానంద జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 22

గడ్డిఅన్నారంలో ఈ నెల 21వ తేదీన స్వామివివేకానంద శతజయంత్యుత్సవం జరిగింది. శ్రీరామ్‌గోపి కిషన్ అధ్యక్షత వహించారు. ఈప్రాంతములోని బాల బాలికలు ఉదయము ఊరేగింపు తీశారు. సాయంత్రం బాలల భజనతో ఉత్సవం ఆరంభమయినది. శ్రీయుతులు శ్రీ పి.ఎస్.టి. సాయి, శ్రీరామ్మూర్తి, వేణు, టి.ఆర్.కుప్పుస్వామి, జగదీశ్వరగుప్త, ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ పి. కృష్ణమూర్తి సదస్సులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ కె.ఆర్. విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కుషానులకాలంనాటి శివ ప్రతిమ

లక్నో, ఏప్రిల్ 22

బల్లియా జిల్లాలో లక్ష్మీషర్ డివద్ద కుయినుల కాలంనాటి అందమైన శివ విగ్రహం ఒకటి లభించింది.

వామహస్తంలో త్రిశూలం ధరించి, దక్షిణ హస్తంతో వరదముద్రదాల్చి శంకరుడు యోగిరూపంలో ఉన్నట్టి ఈ విగ్రహం ప్రాచీనకాలంనాటి సుందర శిల్పకళా వైదుష్యాన్ని, వైభవాన్ని చాటుతున్నది. ఇక్కడే ఒక సూర్యప్రతిమకూడా లభించింది. చేతులలో వికశితకమలాలు ధరించి నిలుచున్నాడు సూర్యభగవానుడు. దండ, పింగళులుకూడా ప్రక్కనే ఉన్నారు. ప్రాచీన ఉత్తర దక్షిణ భారత శిల్పకళా వైభవాన్ని ఈ సూర్యప్రతిమ చాటుతున్నదని విశ్వశిస్తున్నారు.

సుంకరస్వామి స్మారక ఫుట్ బాల్ టోర్నమెంటు

సిటీ కాలేజీ విద్యార్థులు సెమీఫైనల్‌లో ప్రవేశం

రాజమండ్రి, ఏప్రిల్ 22

ఇక్కడ జరుగుతున్న డాక్టర్ సుంకరస్వామి నాయుడు స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటులో హైదరాబాద్ సిటీ కాలేజీ పాత విద్యార్థులు (కోలార్, మైసూర్) కె. జి. ఎఫ్. యువకులను ఓడించి, సెమీఫైనల్‌లో ప్రవేశించారు.

స్కోరు: 3:1.

శోభకృత్ సం॥ చైత్రశు॥ అమావాస్య రా -1-59 చేవతి ఉ 10-55 తె వ 4-17 మొ: 5-40 వరకు (శాలివాహన శకము: 8-2-1885) 23-4-63 మంగళవారము

"అగుణం బయ్యును నిమ్మెయిం బ్రగుణతం బ్రాపించు నతుర మహంకార స్థగుణం బూదిన విడిచినం, దెగు నన్ని యు నిర్వికార దీప్తంబు నగున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

23 ఏప్రిల్ 1963

మంగళవారము

విజ్ఞానదాయకమైన చిత్రాలు

—(o)—

రెండు రోజుల క్రిందట, శనివారం నాడు, ఢిల్లీలోని విజ్ఞాన భవనములో 1962 వ సంవత్సరమునందు తయారయిన చిత్రాలయందు ఉత్తమ చిత్రాలు గయెన్నికయిన వాటికి బహుమతి ప్రదానం జరిగినది. భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు చిత్ర నిర్మాతలకు, దర్శకులకు, నటీనటులకు బహుమతులను అందించినారు. బహుమతి ప్రదాన ఉత్సవ సందర్భమున మాట్లాడుచు డాక్టర్ రాధాకృష్ణగారు సినిమాను శక్తివంతమైన జాతీయ సమైక్యతా సాధనముగ వ్రస్తుతించినారు; రాష్ట్రపతి రాధాకృష్ణగారి యీ అభిప్రాయము సినిమా, పరిశ్రమకు అత్యున్నతమైన ప్రశంసాపత్రము వంటిదని చెప్పవచ్చును. సినిమా కళ చిత్ర పరిశ్రమ జాతీయ ప్రాముఖ్యత కలిగినట్టివను భావము సినిమా పరిశ్రమకు చెందినవారికి ఉండవలెనని డాక్టర్ రాధాకృష్ణ గారు ఉద్బోధించినారు. తాముచేయుచున్న పనులకు జాతీయ ప్రాముఖ్యత కలదను విషయాన్ని సినిమా పరిశ్రమవారు గమనించినపుడే ఉత్తమచిత్రాల నిర్మాణము జరుగగలదు. అందుచేతనే రాష్ట్రపతి రాధాకృష్ణ గారు యిట్టి ఉద్బోధను చేయవలసివచ్చినది. చిత్రాలు కేవలము వినోదాన్ని మాత్రమే పంచిపెట్టకుండా మెదడుకు మేత నిచ్చి; జీవితంలో క్రమశిక్షణను ప్రవేశపెట్టడానికి కూడ దోహదము కావలెనని రాష్ట్రపతి సలహా యిచ్చినారు.

బహుమతులు పొందినవారిని అభినందించుచు మాట్లాడిన కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఒక ముఖ్యమైన విషయాన్ని తమ ప్రసంగంలో నొక్కి చెప్పినారు; ప్రజా సామాన్యానికి తక్కువ ఖర్చుతో, సులభంగా వినోదాన్ని అందించే సాధనం, సినిమా యని ఆయన చెప్పినారు సినిమాల ప్రధానమైన ఆదర్శం వినోదమే అయినప్పటికిని ప్రజల సాంఘిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, విద్యా విషయాలమీద సినిమా ప్రభావం ఉండగలదని శ్రీ గోపాలరెడ్డి గారు అభిప్రాయపడినారు, అందుచేత వివిధ రంగాలయందు బోధనా సాధనాలుగ ఉపయుక్తమయ్యే విజ్ఞానదాయకమైన ఉత్తమ చిత్రాలను నిర్మించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిగారు చిత్ర నిర్మాతలకు విజ్ఞప్తి చేసినారు, వివిధ ప్రాంతీయ భాషలయందు ఉత్తమ చిత్రాల నిర్మాణానికి జరుగుచున్న కృషిని శ్రీ గోపాలరెడ్డి గారు ప్రత్యేకముగ ప్రశంసించినారు.

కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసారశాఖ మంత్రిగారు తమ ప్రసంగములో తెలిపినట్లు మన దేశములో కథాత్మక చిత్రాల (ఫీచర్ ఫిల్మ్స్) సంఖ్య క్రమక్రమంగా పెరుగుచున్నది. కథాత్మక చిత్రాల సంఖ్యలో ప్రస్తుతము మనదేశం ప్రపంచ చిత్ర పరిశ్రమ యందు అయిదవ స్థానాన్ని ఆక్రమించుచున్నది. 1962 వ సంవత్సరము నందు తయారయిన చిత్రాలలో ఉత్తమ చిత్రాలను యెన్నిక చేయడానికి భారత ప్రభుత్వము నిర్వహించిన పోటీలో కథాత్మక చిత్రాలతో సహా మొత్తం 128 చిత్రాలు పాల్గొన్నవి. ఈసారి పోటీలో పిల్లల చిత్రానికిగాని, విద్యా విషయకమైన చిత్రానికిగాని సువర్ణ పతకాలు యివ్వబడలేదు. ఇందుకు కారణము యీ రెండు రకాల చిత్రాలలో దేనికిగూడా సువర్ణ పతకాన్ని పొందే స్థాయి లేక పోవడమే. ఫిలిమ్స్ డివిజన్ వారు తయారుచేసిన "సాలుగు శతాబ్దాల వెనుక" అనే డాక్యుమెంటరీకి రాష్ట్రపతి సువర్ణ పతకం లభించినది.

కథాత్మక చిత్రాలయందు బెంగాలీ చిత్రము "దాదా ఠాకుర్"కు రాష్ట్రపతి సువర్ణ పతకం బహూకరింపబడినది. ద్వితీయ బహుమతి గూడ బెంగాలీ చిత్రానికే దక్కినది. ఇంతరకు అరుసార్లు రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని బెంగాలీ చిత్రాలే సంపాదించుకొన్నవి. బెంగాలీ చిత్రాల ఉత్తమ స్థాయికి యీ సువర్ణ పతకాలు ప్రోత్సాహకరమైన పారితోషికాలవంటివి. తెలుగు చిత్రం "మహా మంత్రి తిమ్మరుసు"కు రజత పతకం లభ్యమైనది. ఈ చిత్ర నిర్మాణానికి కారణమైన వారందరికి మా అభినందనలు సువర్ణ పతకాన్ని సంపాదించగలిగిన స్థాయికి తెలుగుచిత్రాలు రాగలవని ఆశించుచున్నాము.

మే దినోత్సవానికి 4 వేలమంది అతిథులు

మాస్కో, ఏప్రిల్ 22

మే దినోత్సవ వేడుకలు చూడడానికి 30 దేశాలనుండి 4 వేలమందికి పైగా అతిథులు మాస్కోకు వస్తారు. ఇప్పటికే కొన్ని వేలమంది విదేశీయాత్రికులు వచ్చారు. ముఖ్యంగా ఫ్రాంసు నుండి 800 మంది, జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లికునుండి 500 మంది, బ్రిటన్ నుండి 300 మంది వచ్చారు.

సోవియట్ సహాయంతో కాంబోడియాలో జలవిద్యుత్ కేంద్రం

50,000 కిలోవాట్ల జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికై సోవియట్ దేశం కాంబోడియాకు ఆర్థిక సాంకేతిక సహాయమిస్తుంది. ఇందుకు ఏప్రిల్ 15 న మాస్కోలో ఒడంబడిక జరిగింది.

నేపాల కాందిశీకుల శిబిరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

నేపాలో పారపరిపాలన పునరుద్ధరింపబడటంతో వివిధ కాందిశీకశిబిరాలలోని నేపాల ప్రజలు తమతమ గ్రామాలకు వెళ్ళిపోతున్నారని విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి డి. ఇరింగ్ నేడు లోకసభలో తెలిపారు.

చైనా ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సరిహద్దు సంప్రదింపులు

త్వరలో ప్రారంభం కాగలవని లీషావ్‌చి ప్రకటన

రంగూన్, ఏప్రిల్ 22

చైనా ఆఫ్గానిస్థాన్‌లు త్వరలో సరిహద్దు సంప్రదింపుల ప్రారంభించగలవని చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్షులు లీషావ్‌చి ప్రకటించారు.

బర్మాలో పదురోజుల సుహృద్భావ ప్రకటనపై మొన్న లీషావ్‌చి ఇక్కడికి వచ్చారు. బర్మా విస్తృతసమితి అధ్యక్షుడు జనరలు నీలిన్ తమ గౌరవార్థం నిన్న ఇచ్చినవిందులో ప్రసంగిస్తూ పై సమాచారాన్ని ఇచ్చారు. చైనా బర్మాలోగల తన సరిహద్దును నిర్ణయించుకున్న తర్వాత నేపాల్ మంగోలియా పాకిస్థాన్‌లతోగూడా సరిహద్దు నిర్ణయించుకొన్నతర్వాత ఇండియా చైనాలమధ్యగల సరిహద్దు ఎల్లల నిర్ణయితంగా ఎదుకు పరిష్కారము కాబోదని ప్రశ్నించారులీషావ్‌చి

ఇండియా-చైనా సరిహద్దు పరిస్థితి గూర్చి ఎక్కువ ఆందోళన వ్యక్తం చేయబడుతున్నమాట నిజమని చైనా తనంతతానుగా తీసుకున్న చర్యవల్ల సరిహద్దువివాదం ఉద్రిక్తతలు సడలాయని అన్నారువీరు. ఇండియా - చైనాలు తమమధ్య ఉత్పన్నమైన సరిహద్దువివాదము పరిష్కారానికై సంప్రదింపులు జరిపేందుకు ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనల స్వీకరించాలని చైనా రిపబ్లికు అధ్యక్షులు అన్నారు. ప్రస్తుతము ఈ వివాద పరిష్కారానికై సంప్రదింపులు ప్రారంభంకాకపోయినా చైనా తన శాంతియుత ప్రయత్నము మానబోదని ఇది చైనా నిర్ణయమని చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై కరాచీలో ఐదవ దఫా చర్చలు ప్రారంభం

కరాచీ, ఏప్రిల్ 22

కాశ్మీర్, తత్సంబంధమైన విషయాలపై ఇండియా, పాకిస్తాన్ దేశాల మంత్రుల స్థాయిలో ఐదవదఫాచర్చలు నేడిక్కడ ప్రారంభమైనాయి.

భారత రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, పాకిస్తాన్ విదేశ వ్యవహారాలమంత్రి భుట్టో, తమ తమ ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహిస్తున్నారు.

రెండవప్రపంచ యుద్ధపు నష్టపరిహారం

భారత నౌకా సిబ్బందికి బ్రిటన్ నుండి లభ్యం

బొంబాయి, ఏప్రిల్ 22

రెండవ ప్రపంచయుద్ధ కాలములో పనిచేసిన భారత నావికులకు చెల్లింపవలసిన నష్టపరిహారం మరియు అవార్డుల బాపతు రు. 1.6 కోట్లు బ్రిటిష్ ప్రభుత్వం నుండి అందినవని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి జగజీవన్ రామ్ ఇక్కడ తెలిపారు. యీ నష్ట పరిహారం మరియు అవార్డుల ద్రవ్యం మరణించిన గాయపడిన లేక నిర్బంధి పబడిన లేక ఆన్తిపాస్తుల కోల్పోయిన నావికులకు సంబంధించినదని వీరు వివరించారు. ఈ సొమ్ము క్రింద బ్రిటిష్ ప్రభుత్వం నుండి మొత్తం రావలసిన ద్రవ్యం రు. 1.80 కోట్లు.

క్రమేణా హిందీకి సముచిత స్థానం

ఈలోపున ఐక్యతకు భంగకరమైన చర్యలకు పూనుకోరాదని లాల్ బహద్దుర్ శాస్త్రి హితబోధ

వారణాసి, ఏప్రిల్ 22

హిందీభాష క్రమేణా సముచిత స్థానాన్ని పొందగలదని ఈ లోపున జాతీయసమైక్యతకు హానికరంగా పరిణమించే చర్యలకు పూనుకోరాదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నిన్న యిక్కడ చెప్పారు.

ఇక్కడొక పాఠశాలలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్, అస్సామ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, మద్రాస్‌లలోని ప్రజలు హిందీ వ్యతిరేకులుకారనీ కానీ ఈ భాష నేర్చుకోవడానికి వ్యవధి కావాలని కోరుతున్నారనీ శ్రీ శాస్త్రి అన్నారు.

వారు హిందీని అభ్యసిస్తున్నారనీ, హిందీని సంపూర్ణముగా అర్థముచేసుకునే స్థోమత కలిగే వరకు ఇంగ్లీషును కొనసాగించాలని వారు కోరుతున్నారనీ హోం మంత్రి వివరించారు.

హిందీయేతర భాష మాట్లాడే ప్రజల జనాభా దేశంలో 60 శాతము ఉందని ఆయన తెలిపారు.

తమ ప్రాంతీయ భాషలు దుర్గముగా తెలుసుననీ, ఆ భాషలతోనే వ్యవహారాలను నిర్వహిస్తున్నారనీ, అయితే సత్వరమే హిందీని స్వీకరించడానికి సిద్ధముగాలేరని శ్రీ శాస్త్రి అన్నారు.

అయితే మిగతా 40 శాతము ప్రజలకు హిందీనచ్చు. జాతీయోద్యమంలో అగ్రగామి గానిలిచిన ఉత్తరప్రదేశ్ పైన ఈ బాధ్యత ఉన్నదని, హోం మంత్రి అన్నారు. కొన్నివర్గాలు ప్రజలను రెచ్చగొట్టవచ్చునీ, అందుకు ప్రజలు లోనుకారాదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇంగ్లీషుభాష పరిజ్ఞానావశ్యకతగల వివిధ పోటీ పరీక్షలు ఉంటాయనీ, ఆ భాష తెలియకపోతే, వెనుకబడవలసి వస్తుందని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

ఇంగ్లీషును త్రోసివేయరాదు

హిందీని ప్రజలు అభ్యసిస్తూ ఉండాలనీ, అయితే ఇంగ్లీషును త్రోసివేయరాదనీ హోం మంత్రి అన్నారు.

అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టినప్పటికీ, వ్యాపారం, పరిపాలన నిర్వహణ, శాస్త్రీయ, సాంకేతికవిద్యాభ్యాసం, నిమిత్తం ఇంగ్లీషు వాడకం కొనసాగుతుందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సహకార సిద్ధాంత అవగాహనమే విద్యా లక్ష్యం

ఢిల్లీ ఉపాధ్యాయుల గోష్ఠిలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మానవ హక్కుల సిద్ధాంతాల అవగాహన, అంతర్జాతీయ సహకారము అన్న రెండు అంశాలు పాఠశాలవిద్యా విధానంలోని ప్రధాన లక్ష్యాలని బోధనా పద్ధతులపై పర్యాటు చేసిన, ఐదురోజులపాటు జరిగిన, ఉపాధ్యాయుల సమావేశంలో ఏకగ్రీవముగా అంగీకరించారు.

ప్రస్తుత విద్యా విధానపు పాఠ్య ప్రణాళిక పరిమితిలోనే ఈ విషయాలలో పాఠశాలవిద్యార్థులకు అనుభవం కలిగించాలనీ, పాఠ్యపుస్తకాలు వారికి సప్లయి చేయడంలో జీవగ్రకృషి సల్పాలన్న అభిప్రాయాన్ని అభివ్యక్త పరిచారు.

వివిధ పార్లమెంటరీ, అసెంబ్లీ కమిటీలు

నిర్వహించే పాత్రగూర్చి లోకసభ స్పీకర్ వివరణ

జైపూర్, ఏప్రిల్ 22

ప్రభుత్వంపై నిఘాఉంచి, అనవసర వ్యయాన్ని తగ్గించడంలో వివిధపార్లమెంటరీ కమిటీలు శాసనసభల కమిటీలు ప్రధానపాత్ర వహించగలవని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ తెలిపారు.

రాజస్థాన్ శాసనసభయొక్క వివిధ కమిటి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సుదీర్ఘరాజ్యంలో శాసనసభలు పార్లమెంటులకర్తవ్యం కేవలం శాసన నిర్మాణవ్యవహారాల చూడటమే కాదని వివిధ రంగాలలో ప్రభుత్వ కార్యకలాపాలు పెరుగుతున్నాయని అన్నారు. అధికార భాషాబిల్లును గూర్చి ప్రస్తావిస్తూ ఈ బిల్లునుగూర్చి ప్రత్యేకమైన అభిప్రాయం కలవారు దీనితో భిన్నించే అభిప్రాయాలుగల వారిని సహించాలని ఈ బిల్లు ప్రవేశదశలోగూడా కొందరు అడ్డంకుల కల్పించదలపడం విచారకరమన్నారు.

మేలో కీన్యాలో ఎన్నికలు

ఆతరువాతనే కొత్త రాజ్యాంగము

లండన్, ఏప్రిల్ 22

కీన్యాజాతీయ శాసనసభకూ, ప్రాంతీయశాసనసభలకూ మే18నుంచి 26 వరకూ ఎన్నికలు జరుగుతవి తరువాత గవర్నరు నిర్ణయించే తేదీ నుంచి కీన్యా ప్రతినిధులకు దేశపాలనాధికారం లభించే కొత్త రాజ్యాంగం అమలులోనికి వస్తుంది. క్రిందటి సంవత్సరం లండన్‌లో జరిగిన కీన్యా రాజ్యాంగ సంస్కరణల సమావేశం నిర్ణయాలను అమలుజరుపుతూ, వివరాలను ఏప్రిల్ 18న లండన్‌లో ప్రకటించినారు.

కొత్త రాజ్యాంగంలో ప్రాథమిక సత్వాలరక్షణ, వ్యక్తి స్వేచ్ఛల భద్రత ఇచ్చే నిబంధనలూ ఉంటవి.

భారతదేశానికి రష్యా సైనిక సహాయం

తప్పక లభిస్తుందనడం పొరపాటని టి.టి.కె. వెల్లడి

వెల్లింగ్టన్, ఏప్రిల్ 22

భారత రక్షణ కార్యక్రమాలకు రష్యా తప్పక సహాయం చేస్తుందనడం పూర్తిగా పొరపాటని భారత ఆర్థిక, రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు. వాస్థవానికి రష్యన్ మిగ్‌ఫయిటర్ సమూహాలు, ప్లాంటును మేముకొంటామనిచెప్పాము. వాటినే రష్యా సహాయం చేయడానికి కట్టుబడిఉంది. సైనిక సహాయం చేయాలని రష్యాకు ఉద్దేశ్యముందన్న సూచనేదీలేదని ఆయన అన్నారు.

లేఖలు

పోతులగోడ గ్రామ పోస్టాఫీస్ అర్జీ!

అనంతపురం జిల్లా పోతులగోడ గ్రామంలో 5 సంవత్సరాల క్రితము పోస్టాఫీసు ఏర్పాటు చేయబడినది. ఇంతవరకు యిది తాత్కాలికతపాలా కచేరీమాదిగానే నిర్వహించబడుచున్నది. అయినప్పటికి యీ పోస్టాఫీసుకు వచ్చే నెలసరి ఆదాయం బాగుగానే వున్నది. దీని క్రింద 4 గ్రామాలువున్న పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు తపాలా సౌకర్యములు కల్పించుటకై తాత్కాలిక పద్ధతిపై నెలకొల్పబడ్డ యీ పోస్టాఫీసును శాశ్వత కార్యాలయంగా రూపొందించాలని ప్రభుత్వాన్ని అధికారులను అభ్యర్థిస్తున్నాను.

ఇట్లు

పి. బి. అనంతరాపు

పోతులగోడ గ్రామ కాంగ్రెస్ కార్యదర్శి.

ప్రతిస్కూలు ఆవరణలోని భూమి

డిఫెన్స్ లేబర్ బ్యాంకుకు యివ్వబడుతుందని నల్లగొండ జిల్లాపరిషత్తు కార్యదర్శి వెల్లడి

(మా.వి.) నల్లగొండ, ఏప్రిల్ 22

దేశంలోఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా మన ఆర్థికాభివృద్ధి సాధించాలి. అందుకుమన పొలములను అధికం చేయాలి. డిఫెన్స్ లేబర్ బ్యాంకుల ద్వారా ఒక నిర్ణీతమైన కార్యక్రమాన్ని రూపొందించుకొని పూర్తి చేయాలి. అనిశార్కట్‌పల్లిలో అత్యవసర కమిటీ చైర్‌మెన్‌ల కాన్ఫరెన్స్‌లో జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ సుబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. ఇకముందు ప్రతిస్కూలు ఆవరణలోని భూమి కూడా డిఫెన్స్‌లేబర్ బ్యాంకుకు ఇవ్వబడుతుంది. దీనివలన ప్రజలు సమిష్టికృషిలో ఫలసాహ్యం పొందటానికి వీలవుతుంది. ఇదేకాక వ్యవసాయసాగుకు వినియోగపడే యెవరి ఆధీనములో లేని ప్రభుత్వ బంజరులు కూడా డిఫెన్స్‌లేబర్ బ్యాంకుకు ఇవ్వబడుతవి. మనదేశం, మనప్రజలు శక్తిమంతులు కావాలి. బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకుంటూండాలి. అన్నారాయన.

పిమ్మట నల్లగొండజిల్లా పోరసంబంధాలశాఖ అధికారి శ్రీ సి.విసర్సింహారెడ్డి ప్రసంగిస్తూ చైనాకు మనకు కొన్నివేలసంవత్సరాల నుంచి మైత్రీభావం ఉంది. ఆదేశపు చరిత్రకారులు హ్యూన్‌త్సాంగ్, ఫాహియాన్ మన దేశపౌన్నత్యాన్ని, ప్రజల మైత్రీభావాన్నిగురించి చరిత్ర లోప్రశంసనీయంగా వ్రాశారు. కొన్నిశతాబ్దాల నుంచి వస్తున్న మైత్రీభావాన్ని విస్మరించి ఈనాటి చైనాపాలకులు దురుద్దేశంతో, మనపై దురాక్రమణ ప్రారంభించారు. భారతజాతిచరిత్రలో ప్రజలుఎన్నడుకూడా పారతంత్ర్యాన్ని సహించలేదు. ఈనాటి దురాక్రమణను కూడా సహించలేదు. మనదేశంనుంచి దురాక్రమణదారుని గెంటివేతకు మనం కృషిచేస్తూనే యుంటాము అన్నారు.

మెదక్‌లో గ్రామీణ వాలంటరీ దళానికి ప్రారంభోత్సవం

మెదకు, ఏప్రిల్ 22

గ్రామవాలంటరీదళ శిక్షణ శిబిరానికి సిద్దిపేట రెవిన్యూడివిజన్ ఆఫీసర్ శ్రీ వి.వేణుగోపాల్ రావు గత వారం ప్రారంభోత్సవంచేశారు. శ్రీ కె. యల్లారెడ్డి ఉత్సవానికి అధ్యక్షత వహించారు. గ్రామీణ వాలంటర్‌దళం ఆశయాలను శ్రీ యం. నరసింహారావు వివరించారు.

శిష్యుని మందలించిన గురువుకు దండన

(మా విలేఖరి)

భువనగిరి, ఏప్రిల్ 22

వాడుంట గ్రామంలోని జిల్లా పరిషత్తు స్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీ లింగయ్య సుస్థానిక గ్రామ పంచాయతీ అధ్యక్షుడు తన కుమారుని దండించినందుకు, (కారణములేకే తెలుసుకోకుండానే) నడిబజారులో దుర్భాషలాడి ఆయనపై చేయిచేసుకొన్నాడని తెలుస్తున్నది. పంచాయతీ అధ్యక్షుని కుమారుడు (విద్యార్థి) యిటీలో నేరముచేసినందుకు వానిని శిక్షించుటకై వాని తల్లి పెద్ద కుమారునిద్వారా పిల్లవానిని టీచరు (లింగయ్య) వద్దకు పంపగా ఆయన పాచ్చురికచేసి పరిపాడట పరిస్థితిని గమనించకుండానే పిల్లవాని తండ్రి అయిన గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయునిపై యీ చర్య తీసుకొన్నాడని చెప్పబడుచున్నది.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా మద్యనిషేధం రద్దు చెయ్యాలి

గీత కార్మికులకు మేలు చేకూర్చాలని భువనగిరి పారిశ్రామికుల సంఘం విజ్ఞప్తి

భువనగిరి, ఏప్రిల్ 22

భువనగిరి తాలూకా గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు శ్రీ డి. పాపయ్యగౌడ్ ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు:-

భారతదేశం దురాక్రమణదారులైన చైనాముష్కరుల దండయాత్రకు గురియై ఎన్నో విధాలా క్లిష్టపరిస్థితులను ఎదురుకుంటున్నది. దేశములో పెద్ద పెద్ద ధనికులు, భూస్వాములు కంటె దరిద్రదేవత ఆహ్వానించే నిరుపేదలే తమమాతృభూమిపై ప్రగాఢమైన ప్రేమనుప్రదర్శించినారు. కాని కేంద్ర ప్రభుత్వము 27 నల్లర కోట్ల పన్ను విధించడముతో నిరుపేద, మధ్యతరగతి ప్రజానీకముతో నిరుత్సాహము, నిస్పృహ కలిగినది. ఆకలిని చల్లార్చుకోలేని నిరుపేద, మధ్యతరగతి ప్రజానీకంపై ఈ పన్నుల భారము విపరీతంగా పడినది. కేంద్రము విధించేపన్నులు అదనపు భూమిశిస్తు, వృత్తిపన్ను రక్షణనిధి, నిర్బంధ పొదుపు వీటివల్ల ప్రజానీకము జీవిచటమే భారంగా తయారైది కాని యిన్ని పన్నులు ప్రజానీకముపై వేస్తూ ప్రభుత్వము వారు తమ ప్రతిష్ఠ పేరుతో ఆంధ్రలో మద్యనిషేధము రద్దుచేయడానికి మాత్రము సిద్ధపడరు.

మనదేశ అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఆదాయముచేకూరుటకు ఆంధ్రప్రాంతములో మద్యనిషేధము రద్దుచేయుటకు ఎదురుపూనుకోరూడదు? అసలు ఆంధ్రలోమద్యనిషేధము అమలుజరిపి ఎంతవరకుఘనవిజయం సాధించినారు. అన్నదే నేటి ప్రశ్న. అమలు జరిపిన మద్యనిషేధమువల్ల కేవలము సారా ఉత్పత్తి సారా గృహ పరిశ్రమగా వ్యాప్తికి అధికారుల జేబు ఖర్చులు తీర్చుకొనటానికి, లంచగొండితనము వ్యాప్తికి ఉపకరించింది గాని చట్టము ఏమైనా అమలు జరిగినదా?

ఈ మద్యనిషేధమువలన ప్రజానీకములో శాసనోల్లంఘనము అలవాటుగా మారి చట్టముపై విలువలేకుండా పోయింది. ప్రభుత్వ వారుమద్యనిషేధం వలన దేశములో త్రాగుడు మాన్పించగలుగుతామనీ ఆశించారు. కాని నేటి సాంఘిక పరిస్థితులలో అలా సాధ్యము కాదనీ దాదాపు 16 సంవత్సరముల అనుభవమువలన తెలిసినది.

1954 లో నియమించిన కమిటీ రాష్ట్రమంతటా పర్యటించి త్రాగుడు అలవాటు చిన్న, మధ్యతరగతి ప్రజలు చివరకి పెద్దవారల కుటుంబములస్త్రీల దరకుకూడా వర్తించినదనీ, నాటు సారాయి యింటి కుటీర పరిశ్రమగా తయారైందనియు నేరముల సంఖ్య పెరిగిందనియు ఆకమిటీసుదీర్ఘమైన నివేదికవలన తేలుచున్నది. ఇంత అధ్వాన్న పరిస్థితి వున్నప్పటికి ప్రతిష్ఠ పేరుతో ఆంధ్రలో అపజయ మొందిన చట్టాన్ని ఎత్తివేయుటకు సిద్ధపడటము లేదు.

ప్రతి సంవత్సరము ఆంధ్ర జిల్లాలనుండి రావలసిన 15కోట్లరూపాయలు ఆబ్కారిపన్ను కోల్పోవుటవలన గత పది సంవత్సరములలో అంటే రెండు ప్రణాళికలలో 150 కోట్ల రూపాయలు కోల్పోయిందని చెప్పవచ్చు. ఈ దుస్థితిలేకుండే ఈసరికి ఏ చిక్కులేకుండా ప్రభుత్వము తలపెట్టినప్రాజెక్టులు నిర్మాణము జరిగి యుండెడివి.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా రాష్ట్రములో 11 జిల్లాలలో మద్యనిషేధము రద్దుచేసినారు. పంజాబులోకూడా రద్దు చేయుటకు నిశ్చయించినారు మన రాష్ట్రములో కొలది మాసాలక్రింద 139 మంది కాంగ్రెసు శాసన సభ్యులు మరియు 120 మంది ప్రతిపక్ష సభ్యులు మద్యనిషేధము రద్దు చేయుటకు అంగీకరించి సంతకాలు చేసినప్పటికి 5 గురు పెద్దలు ఇచ్చవచ్చినట్లు ప్రవర్తించి ప్రజాస్వామ్యములో ప్రజాప్రతినిధుల అభిప్రాయమును ఖాతరుచేయటపోవటము ప్రజాస్వామ్యానికే ఒక గొడ్డలిపెట్టు.

ఆంధ్రలో మద్యనిషేధము ఫలితంగా 30 లక్షలమంది గీతా కార్మికులు తమ వృత్తిని కోల్పోయి నిరుద్యోగులైనారు. రూపాయికి గడవక తమ స్వంత గృహములనువిడిచి వలసపోయినారు. గీతా కార్మికుల గృహాలు నిర్మానుష్యంగా మారినవి. పోగొట్టుకొనిన జనము ఉపవాసాలకు గురిఅవుతు గ్రామాలలో పడివున్నారు. ఈ నిరుద్యోగ ప్రజ

స్థానిక వార్తలు

నేషనల్ మల్టీపర్పస్ గరల్స్ హైస్కూల్ రజతోత్సవము యీ నెల 24వ తేదీ సాయంత్రం 5-15లకు రాంకోట్‌లోని సరోజినీదేవిహాలులో జరుగుతుంది. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఉత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు. వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడ్డ వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినులకు ఆర్థికమంత్రి సతీమణి శ్రీమతి కాసు రాఘవమ్మ బహుమతి ప్రదానం చేస్తారు.

సుల్తాన్ బజారులోని ప్రభుత్వోన్నత పాఠశాల వార్షికోత్సవము యీ నెల 23వ తేదీ సాయంత్రము 5-30లకు జరుగుతుంది. నగర మేయర్ శ్రీమతి కుముదినీదేవి ఉత్సవ సభకు అధ్యక్షత వహించి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తారు.



హైద్రాబాద్-ఎ

బుధవారం ఏప్రిల్ 24

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని: వివిధ వాగ్గేయకారుల కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము; 7-20 కమలా రాఘవన్ 7-45 అబాదాస్ ఆప్టే: ఖయాల్ 8-00 ఆ-వా, 8-15 దేశభక్తి పాటలు 8-30 కమలా రాఘవన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 సంగీత సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 అబాదాస్ ఆప్టే: ఖయాల్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ ఎ వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్: విక్టర్ గడ్డికాలోకు సాంఘిక నాట్య ఉదాహరణాత్మక సంగమము (హిందీ) దేవప్రసాద్ వాజపేయ 7-30 స్వామి వివేకానందపై ప్రసంగం 7-45 ప్రసంగం (ఉర్దూ) 7-55 విరామ సంగీతం 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-55 ప్రస్తుతాంశము. 9-00 ఆ-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుంచి రిలే 10-00 అబాదాస్ ఆప్టే ఖయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.20 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 వాతావర్ణసూచన పద్మాగోపాల కృష్ణన్ రామనిమోహన (ఆది) జ్ఞాన మెసగరాదా పూర్వి కల్యాణ (రూపకం) 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంస్కృత నాటిక (విజయవాడ నుండి రిలే), 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 పద్మాగోపాలకృష్ణన్ 10-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని (హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 చతురంగ కదంబ కార్యక్రమము, 7-30 పి. సూర్యారావు 8-00 ఆ-వా, 8-15 దేశభక్తి గేయాలు, (హైద్రాబాదు నుండి రిలే), 8-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 భారతదేశము: చైనా భూత ము రూపకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 శ్రీహర్షుని "నాగానందం" నాటిక (సంస్కృతము), 8-00 వీరనారి ఓబవ్వ నాటిక రచన: వై. మాధవాచార్యులు 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 విరామ సంగీతం 8-45 ఢిల్లీనుంచి రిలే 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆ-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే 10-00 పి. సూర్యారావు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

తీవ్రమైన సమస్యకు సమాధానం



ఐ.హెచ్.పి. రట్టించబడిన కాంక్రీట్ పైపులు, 200 అడుగుల హెడ్ మరియు అంతకు మించిన ఒత్తిడులకు విలువచేయు విధంగా రూపొందించబడినవి. హైప్రెస్సర్ వైర్‌ను ఉపయోగించుటవల్ల అత్యంత భద్రతను సాగే శక్తిని గలిగించును. ఈ ఈ పైపులను జోడించుటకు ఉపయోగించబడే రబ్బరు మీద చుట్టబడిన రింగులు, సాగే శక్తిని మరియు అత్యధిక ఒత్తిడికి నిలిచే గుణవంతమైన సీలును సమకూర్చుచున్నవి.

దీని వ్యవసాయం, ఇదియే అసలైన సాగే శక్తిగల పైప్, పగలనిది మరియు నీటి సరఫరా నిమిత్తం ఉపయోగించబడే మరియే పైప్ కంటె ఖర్చు తక్కువయగు నట్టిది. జామ్‌నగర్, మిరాజ్, హైదరాబాద్‌ల వంటి....ప్రాజెక్టులకు నీటి సరఫరా నిమిత్తం ఇది విరివిగా వాడబడుచున్నది.



ది ఇండియన్ హ్యూమ్ పైప్ కం., లిమిటెడ్.

వాల్‌చంద్ గ్రూప్ పరిశ్రమ ■ కన్‌స్ట్రక్షన్ హౌస్, బిల్డర్స్ ఎస్టేట్ బొంబాయి - 1

దేశరక్షణ సందేశంతో

రెండు నాటికలు

సరిహద్దు సమరం

అగ్గిగుండెలు

రవీంద్రభారతిలో

ఇండియన్ నేషనల్ థియేటర్ చే

(27-4-1963) న సాయంత్రం 7 గంటలకు

ప్రదర్శన

టిక్కెట్లు:- రు. 2, రు. 1 మాత్రం.

వసూలైన మొత్తం దేశరక్షణ నిధికి యివ్వబడును.

టిక్కెట్లు సమాచార కేంద్రం (సమాచార పౌర సంబంధాల శాఖ, ముకరంజాహిల్స్, హైద్రాబాదు) వద్ద లభించును.

బందరు బస్సుస్టాండు అభివృద్ధి చేయడానికి రు. లక్ష వ్యయం

(మా. వి.) బందరు, ఏప్రిల్ 22

బందరు బస్సుస్టాండును అన్ని ఆధునిక సౌకర్యాలతో లక్ష రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడానికి రోడ్డు రవాణాసంస్థ పూనుకొన్నది. మరొక లక్షరూపాయలతో సిబ్బంది నివాస గృహాపథకంకూడా అమలు పరచనున్నారని తెలుస్తున్నది. బందరు బస్సుస్టాండు ఎంతో కాలంగా అభివృద్ధి లేక ప్రయాణికులకు అసౌకర్యముగా వున్నది.

మండుటెండలలో, అధికవర్షాలలో చలిలో ప్రయాణికులు, ముఖ్యముగా స్త్రీలు, పసిపిల్లలు అనేక బాధలకు గురికావలసి వస్తున్నది. బస్సుస్టాండు ఆవరణలో గోతులు పూడ్చకపోవడం వల్ల బస్సులు బోల్తాపడతాయేమో నన్న భయంకూడా కలిగింది.

ఈ బస్సుస్టాండు ఆవరణ ప్రభుత్వానిదే అయినా దానిపై అధికారము బందరు మునిసిపాలిటీ వదులుకున్నట్లు తెలుస్తున్నది.

రోడ్డు ట్రాన్స్‌పోర్టుసంస్థ బందరు బస్సుస్టాండును అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో ప్రయాణికుల విశ్రాంతి మందిరాన్ని త్వరితగతిని నిర్మించిది. లక్షరూపాయల అంచనా ఖర్చుతో బస్సుస్టాండులో, విజయవాడస్టాండు మాదిరిగా, ఆధునిక కట్టడాల నిర్మాణానికి ఉపక్రమించినట్లు ఎంక్వైరీ ఆఫీసు, విశ్రాంతిభవనాలు, బుకింగ్ ఆఫీసులు క్యాంటీనులు, పేర్లేరుబస్సులకు ప్లాటుఫారాలు సెప్టికులెట్రిన్సు మొదలగువాని నిర్మాణం ఈ సంవత్సరాంతంలో పూర్తి చేయనున్నట్లు తెలియవచ్చింది.

మరో లక్షరూపాయలతో సిబ్బంది నివాస గృహపథకంకూడా అమలు పరచవచ్చునని అందుకు అంచనాలు వేస్తున్నారని ఈ పని వచ్చే సంవత్సరాంతంలోగా అమలు జరుగుతుందని కూడా తెలుస్తున్నది.

అయితే బస్సులసంఖ్య తక్కువ గావడం వున్నబస్సులు తెడిపోవడము చెడిపోయినబస్సులు సరిగా రిపేరు చేయకపోవడంవల్ల అనుకొన్నప్రకారముగాక అప్పుడప్పుడూ బస్సులు వేళకు బయలుదేరడంలేదు. అయినా చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. గోవిందరాజులునాయుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటున్నారు.

"పత్రికారచయితలు ఆదర్శప్రాయమైనపత్రికను ప్రారంభించాలి"

రాష్ట్రపత్రికారచయితల 4వ వార్షికసమావేశంలో శ్రీ పి. వి. నరసింహారావు సూచన

విజయవాడ, ఏప్రిల్ 22

"కేవలం సాహిత్య విమర్శకే అంకితమైన పత్రిక ఒక్కటీ ఆంధ్రప్రదేశ్‌లో లేకపోవడంశోచనీయం. రాజకీయప్యూడలిజమ్‌లో కేవలం బొమ్మలుగా గ్రామీణ పత్రికలు తయారవుతున్నాయి. పత్రికా రచయితలు స్వయంగా ఒక ఆదర్శప్రాయమయిన వార పత్రికను ప్రారంభించే విషయాన్ని పరిశీలించాలి. అంతరాత్మను విక్రయించుకోకుండా దాన్ని కొనసాగించాలి" అని రాష్ట్రసమాచార శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాలుగవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

ఆధునిక భారత దేశపు భావాల్ని రూపొందించడంలో పత్రికా రచయితలు సాంఘికఇంజనీర్లవంటివారనీ, శ్రీ పి. వి. నరసింహారావు అభివర్ణించారు.

వచ్చే ఒకటి రెండు తరాలలో ఈ భావాలు రూపొందే విధానంపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని మంత్రి అన్నారు.

నిరాశా నిస్పృహ భావాలు ప్రబలితే, దేశం సర్వనాశనము అవుతుందని ఆయన అన్నారు. దేశము రూపొందించుకున్న లక్ష్యాలకు వ్యతిరేకముగా పెట్టుబడిదారిపత్రికలువ్యవహరిస్తున్నాయన్నారు.

ఏ విషయమైనా సరే ఆలోచన, ఆచరణ లేవదీసేవరకూ ప్రభుత్వము నిరీక్షించదనీ, మంత్రి జర్నలిస్టులకు చెప్పారు. ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైన ఎట్టి సూచన అయినను దాన్ని ఆమోదించి, జాగుచేయకుండా అమలు చేస్తుందని ఆయనఅన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ మీనాక్షిసుందరం తమ అధ్యక్షోపన్యాసంలో త్వరలో ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వృత్తి సంబంధమైన వారిని విశ్వవిద్యాలయ లోని, సాహితీ సంస్థలలోని వ్యక్తులను ప్రెస్ కౌన్సిల్ సభ్యులుగా నియమించాలని ఆయన సూచించారు.

వర్కింగ్ జర్నలిస్టులు జాతీయరక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు, మునిసిపల్ ఛైర్‌మెన్ శ్రీకుద్దుబ్ అతిథులకు స్వాగతం చెప్పారు.

వాణిజ్యసంబంధాలను మెరుగుపరచుకోవాలని ఇండియాకు పాక్ సూచన

రావల్పిండి, ఏప్రిల్ 22

భారత - పాకిస్తాన్ వాణిజ్య సంబంధాలను అభివృద్ధి పరచాలని ఇండియాకు తాము సూచించనున్నట్లు పాకిస్తాన్ వాణిజ్య మంత్రి వహీజుర్ రహమాన్ నేడిక్కడ అన్నారు. ఇరుదేశాల మధ్య నూతన వాణిజ్య ఒప్పందానికై వచ్చే నెలాఖరులోగా సంప్రదింపులు జరుగనున్నాయనీ, అప్పుడే తాము అట్టి సూచన చేయగలమని పత్రికా విలేఖరులకు ఆయన చెప్పారు.

మంత్రివర్గం స్థాయిలో వాణిజ్య సంప్రదింపులు జరపాలని పాకిస్తాన్ సూచించిందనీ, అందుకొరకు పాకిస్తాన్ సందర్శించవలసినదిగా శ్రీమనూభాయిపాను తాము ఆహ్వానించామనీ ఆయన అన్నారు.

రాష్ట్రన్యాయ సహాయ సంస్థ

హైద్రాబాదులో యేర్పాటు

సికింద్రాబాదు, ఏప్రిల్ 22

జంటనగరాలలోని సాంఘికసేవకులు యీ నెల 16న, సమావేశమై ఆంధ్రప్రదేశ్ లీగల్ ఎయిడ్ సొసైటీ (రాష్ట్ర) న్యాయసహాయసంస్థ) పేరిట ఒక సంస్థను యేర్పాటుచేయ నిశ్చయించారు. తర్వాత యీ సంస్థకు జరిగిన యెన్నికలలో యీ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు జె.ఎక్సలీర్ చౌదరి, బలదేవ్ సింగ్, ప్రధానకార్యదర్శి శ్రీ కంచర్ల నారాయణస్వామి, న్యాయ సలహాదారు శ్రీ యం. శంకరయ్య బి. ఏ. ఎల్.ఎల్.బి. అడ్వకేట్ సభ్యులు- శ్రీయులు వై. పాండురంగారావు (అడ్వకేటు) కె. రహమాన్, లక్ష్మీనారాయణ్ రాష్ట్ర న్యాయసలహా సంస్థకార్యాలయాన్ని సికింద్రాబాదు 70సరోజినీదేవిరోడులోని మెజెస్టిక్ బుక్ భవనంలో యేర్పాటు చేయుటకు సమావేశ సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు.

వివియన్‌బోస్ రిపోర్టుపై లోకసభ చర్చ

వచ్చే సమావేశంలో గూడా కొనసాగించాలన్న సూచనకు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

బాల్మియా, జేన్ కంపెనీల వ్యవహారాలపై వివియన్ బోస్ కమిషన్ సమర్పించిన రిపోర్టుపై ప్రస్తుత సమావేశంలోనూ, వచ్చే సమావేశములోనూ చర్చించాలన్న సూచనను లోకసభ నేడు త్రోసిపుచ్చింది.

ఒక ప్రతిపక్ష సభ్యుడు ఈ సూచన చేశారు. ఆయన పేరు వెల్లడి కాలేదు.

ఇంతవరకు గయికొన్న నిర్ణయము ప్రకారం, ప్రస్తుత సమావేశములోనే 12 గంటలపాటు పూర్తి చర్చ జరపడానికి లోకసభ ఆమోదించినది.

ప్రస్తుత సమావేశంలో కొంత,వచ్చే సమావేశంలో కొంత చర్చజరపాలన్న సూచన ప్రభుత్వం నుండి రాలేదనిపార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా స్పష్టం చేశారు.

వచ్చేసమావేశానికూడా చర్చను కొనసాగించాలన్న ప్రతిపాదనను ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ఆచార్య రంగా గౌవా ఆక్షేపించినమీదట ఆయన పై ప్రకటన చేశారు.

చర్చ ఏ తేదీనజరిపేదీ రేపు (ఏప్రిల్ 23) నాడు సభకు తెలియజేస్తాననీ, అవసరమైతే ఒకరోజు అదనముగా సభ సమావేశం కావచ్చని శ్రీ సిన్హా అన్నారు.

బ్యాటరీప్లేట్లగూర్చి ఆరోపణ

లోకసభలో ప్రొఫెసరు కబీరు ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

డబ్బు చెల్లించకుండా జాతీయ భౌతిక ప్రయోగశాలనుండి బ్యాటరీ ప్లేట్లు తీసుకున్నామనడం అసత్యమని లోకసభలో సాంస్కృతిక వ్యవహారాలు శాస్త్రీయ పరిశోధనల మంత్రి హుమాయూన్ కబీర్ తెలిపారు.

ఇట్టి ఆరోపణను సోషలిస్టుసభ్యుడు మహిరామ్‌బాగ్రి చేశాడు. బాగ్రి యీ వ్యవహారాన్నిగూర్చి ఆడిటర్లు అభ్యంతరము తెలిపారనడం గూడా సరికాదన్నారు.

ఒరిస్సాగ్రామానికి విద్యార్థినులసహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఒరిస్సా - గంజాం జిల్లాలోని అటర్ సింగ్ గ్రామం అభ్యున్నతి పట్ల హార్టు ఫర్డుషైర్-నాట్‌ఫర్ గ్రామర్ స్కూల్ విద్యార్థినులు చాలా శ్రద్ధ వహిస్తున్నారు. ఆకలినుంచి విముక్తి ఉద్యమానికి విరాళముగా ఆగ్రామం అభ్యున్నతికి ఈ విద్యార్థినులు తోడ్పడుతున్నారు. లండన్ చేరువలో ఉన్నదీ ఈపాఠశాల. 12-18సంవత్సరాలమధ్య వయస్సుగలవిద్యార్థినులు 820 మంది ఉన్నారు. ఉత్కళ్ నవజీవన్ మండల్ కార్యదర్శి శ్రీ రతన్ దాస్ ద్వారా ఆ గ్రామంతో పరిచయం యేర్పరచుకుని గ్రామస్థుల అవసరాలను చాలా వరకూ తెలుసుకున్నారు. ఆ గ్రామం అభ్యున్నతి కృషికి పౌ॥ 500 ప్రారంభ పెట్టబడి కావాలి: ఇప్పటికే, పాట కచేరీలూ, వినోద కాలక్షేపాలూ, మధ్యాహ్న భోజనం మానివేయడం ద్వారా పౌ॥ 300 లు సంతరించినారు. వేసవి పూర్తి అయ్యేలోగా మిగతా డబ్బు సంతరించగలం అనుకొంటున్నారు. అటారిసింగ్ గ్రామంతో తమపాఠశాల సంబంధం శాశ్వతంగా ఉంటుందనుకొంటున్నారు. విద్యాభివృద్ధివంటి కార్యక్రమాలకు కూడా సహాయ పడాలని వారికోరిక. కొంత కాలం తరువాత ఆ గ్రామానికి వెళ్ళి ఒక సంవత్సరము పని చేసే అవకాశం లభించుతుందనుకోంటున్నారు.

కామాటిపురలో అన్నదానం

హైద్రాబాద్, ఏప్రిల్ 22

కామాటిపూర రేకూన్ గూడ్ బాగులిలో వ్యాపారస్తులతరఫున శ్రీపాతాళ వీరాంజనేయ దేవాలయ ఆవరణలో ఆ జనేయ జయంత్యుత్సవ సందర్భముగ ఈ నెల 20వ తేదీన అన్నదానం జరిగినది.

ఆంజనేయస్వాములపూజ తర్వాత సాయంత్రము భీదలకు భోజనముపెట్టినారు. ఇందులో చాలమంది పేదలు మరియు భగవత్ భక్తులు శ్రీ స్వాముల వారిని దర్శించి తీర్థప్రసాదంచే లాభం పొందినారు.

4 వా॥

బసంత్ నటరాజ్

హైదరాబాద్ సికిందరాబాద్

లలితా లవంగి కలికి పిలుపు

లవంగి

నిర్మాత: ఎం. సోమశేఖర్ రెడ్డి దర్శకత్వం: పి. పుల్లయ్య, సి. యస్. రావు

ప్రతి రోజూ 3 ఆటలు... 2.గం., 6.గం., 9.45.గం.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం : సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్ర పాలిటెక్నిక్ : కాకినాడ

దిగువ తెల్పిన కోర్సులలో కాప్సుమెన్‌షిప్ సర్టిఫికెట్లు అవార్డు చేయడానికై కాకినాడలోని ఆంధ్ర పాలిటెక్నిక్‌లో 1963 జూన్ 24వ తేదీ సోమవారంనుంచి పరీక్షలు ప్రారంభించబడతాయి.

1. ఆటో సర్వీసింగ్.
2. కార్పెంటరీ, క్యాబినెట్ మేకింగ్,
3. ఎలక్ట్రిక్ గ్యాస్ వెల్డింగ్.
4. ఎలక్ట్రిక్ వైరింగ్.
5. జనరల్ మెకానిక్స్.
6. హ్యాండ్‌లూమ్ నేయింగ్.

కాకినాడలోని ఆంధ్ర పాలిటెక్నిక్కు అనుబంధించబడిన పారిశ్రామిక పాఠశాలలో చదివి, ఇంతవరకు పరీక్షలో ఉత్తీర్ణులు కాని వ్యక్తులందరూ యీ పరీక్షలలో పాల్గొనవచ్చు. గుర్తింపబడిన పారిశ్రామిక పాఠశాలలో నిర్ణీత కోర్సులో శిక్షణపొందని అభ్యర్థులుకూడా దిగువ తెల్పిన షరతులను పూర్తి చేసినచో పై పరీక్షలలో పాల్గొనవచ్చు.

అ. ఎలక్ట్రిక్ వైరింగ్ విషయంలో 1963 మే 15వ తేదీవరకు ఏ సంస్థలేక సంస్థలలోనైనా కనీసం రెండు సంవత్సరాలు ఇతర పరీక్షల విషయంలో 6 సంవత్సరాల ప్రత్యక్ష అనుభవం అభ్యర్థి కలిగిఉండాలి. ప్రిన్సిపాల్ అంగీకరించే స్థాయిలో యీ అనుభవము కలిగి ఉండాలి.

ఆ. 1963 మే 15వ తేదీనాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరాలకు తక్కువ కాకుండా ఉండాలి. వయఃపరిమితిని సడలించడం జరగదు.

గమనిక: సాధారణ విద్యార్హతలేమి నిర్ణయింపబడలేదు.

2. ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్ పి. బి. నెం. 50 కాకినాడ-1, కార్యాలయంనుంచి ఇతర వివరాలనూ, నిర్ణీత దరఖాస్తుఫారాలనూ వ్యక్తిగతంగా కానీ, తగినన్ని పోస్టల్ స్టాంపులు అంటించిన స్వంత అడ్రసుకల కవరును జతచేసి దరఖాస్తు పంపి కానీ పొందవచ్చు.
3. అన్ని విషయాలనూ పూర్తి చేసి నిర్ణీత దరఖాస్తు ఫారాలను 1963 మే 31వ తేదీలోపుగా అందునట్లు పంపాలి.

ప్రిన్సిపాల్

ఆంధ్ర పాలిటెక్నిక్-కాకినాడ.

'V' చిహ్నాలు

మీ విజయ కాంక్షకు సంకేతం "V" చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే.

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో, హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

స. పౌ. సం. శా. ఆం. ప్ర.

4 వ మహత్తర సంయుక్త చిత్రం

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్-హైద్రాబాద్ అలంకార్-సికిందరాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

మరియు: స్టేటు- బారుగాబాద్ -విజయ రిలీజ్.

నేటి రాత్రి

శ్రీ హరిహర మూవీస్ వారి:

తల్లి బిడ్డలు

తా: కృష్ణకుమారి, రాజశ్రీ, హేమలత, నాగయ్య లింగమూర్తి, హరనాథ్, శివరావు, మీనాకుమారి.

దర్శకత్వం: పి. ఎస్. శ్రీనివాసరావు.

సంగీతం: బి. శంకరరావు (హైద్రాబాద్)

దిల్‌షాద్-హైద్రాబాద్ ఆటలు: 2-45, 6-00, 9-30.

రాజేశ్వర్-సికిందరాబాద్ ఆటలు: 6-00, 9-30.

—యస్. యస్. ఎ. పి. విడుదల.

నేడే చూడండి

అన్నపూర్ణావారి :

చదువుకున్న అమ్మాయిలు

(తెలుగు)

నిర్మాత :
డి. మధుసూదనరావు బి. ఏ.

దర్శకుడు :
ఆదుర్తి సుబ్బారావు

సంగీత :
ఎస్. రాజేశ్వరరావు

దీపక్ - హైద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-30
2 వ వారం:

శ్రీనివాస్ వరంగల్ | పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

—నవయుగ

ఆర్గురి దుర్మరణం

మదురై ఏప్రిల్ 22

రామ్నాడ్ జిల్లా శివగంగవద్దగల కుమారపట్టి గ్రామంలోని ఒక పశువుల పాకలో ఇద్దరు పిల్లలు నల్గురు పెద్దలు మొన్న చనిపోయి పడి ఉన్నారు. వీరంతా పశువుల పాకలో రాత్రిపూట పడుకోగా ఎవరో హత్య చేశారని భావింపబడుచున్నది.

గృహస్థి

హిందీ

అతిసయద్భుతసోహనోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా- సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్
దర్శకత్వం: కిషోర్ సాహు
సంభాషణలు:
పండిట్ ముకరమ్‌శర్మ
పాటలు: షకీల్ | సంగీతం: రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా నడుస్తున్నది.

కృష్ణానదిలో రాజేన్ బాబు చితాభస్మ నిమజ్జనం

ఏప్రిల్ 26 న విజయవాడలో

(గోలకొండ పత్రిక విలేఖరి)

బందరు, ఏప్రిల్ 22

స్వర్గీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అస్థికలు 26 వ తేదీన విజయవాడ వద్ద కృష్ణానదిలోను, 27 వ తేదీన రాజమండ్రివద్ద గోదావరిలోను నిమజ్జనం చేస్తారు. బీహార్ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మంగీరిలాల్, రాష్ట్రప్రభుత్వ అధికారులు సిబ్బంది వెంటరాగా అస్థికల కలశాన్ని 25 వ తేదీ రాత్రికి మద్రాసుమంచి విజయవాడ గొనివస్తారు. అస్థికలశాన్ని గొనివచ్చే బృందానికి కృష్ణా కలెక్టర్ పోలీసు సూపరింటెండెంట్ పరిసర జిల్లాల శాసన సభ్యులు అధికార ప్రముఖులు స్వాగతమిస్తారు. అస్థికలశాన్ని రైల్వే స్టేషన్‌నుంచి విజయవాడ మ్యూజియం హాలుకు ఊరేగింపుతో తీసుకువెడతారు. అక్కడ ప్రజల దర్శనార్థం వుంచుతారు. 26 వ తేదీన కృష్ణానదిలో నిమజ్జనం చేస్తారు. ఈ బృందం 27 వ తేదీ ఉదయం విజయవాడలో బయలుదేరి రాజమండ్రి వెడతారు. 27 మధ్యాహ్నం గోదావరిలో అస్థినిమజ్జనం చేస్తారు.

బస్సు ప్రమాదంలో బాలుని మృతి

స్థానిక మాచవరం రోడ్డుమీద బాటుమల్లినుంచి బందరు వస్తున్న ఆర్. టి. సి. బస్సు క్రిందపడి మొన్న యిక్కడ ఒక బాలుడు మరణించాడు.

ఈ బాలుడు గోపిశెట్టి ఆంజనేయులు కుమారుడని వయస్సు 5 సంవత్సరాలని తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో బాలుని తలపై నుంచి బస్సు పోయినదని ఈ దుర్ఘటన జరిగిన అనంతరం ఆ బస్సు ఆ ప్రక్కనే వున్న ఎలక్ట్రికల్ స్తంభానికి ఢీకొనగా అది పడిపోయినదని తెలుస్తున్నది.

బస్సు డ్రైవరునుపోలీసులు అరెస్టు చేశారు. గత వారంరోజులలోను బందరు సమీపంలో మూడు ప్రమాదాలు జరిగినవి.

ప్రమాదాలు నివారణకు వెంటనే తగు చర్యలు గైకొనగలమని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఏ. కరీమ్ తెలియజేశారు.

పశ్చిమ జర్మనీలో విద్యా ప్రగతి

చదువుల పల్లె ఆర్బెన్ విశేషాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

పశ్చిమ జర్మనీలో సుప్రసిద్ధ చారిత్రక గ్రామం ఆర్బెన్‌లో ఫెడరల్ రిపబ్లిక్ అంతటిలోనూ పెద్దవాటిలో ఒకటయిన సాంకేతిక కళాశాలఒకటిఉంది. దీనిలో ఈపదు గృహవాస్తు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు శాఖలలో ప్రపంచం అంతటినుంచి పదివేల మంది విద్యార్థులు చేరారు. ఈ కళాశాలల్లో ఇంత మంది విద్యార్థులకి, ఆ నగరంలో ఆవాససౌకర్యాలు ఏర్పాటు చేయడం కష్టమవడంచేత నగర పరిసరాల్లో వీరికోసం ఒక గ్రామం నిర్మించారు. అక్కడ చిన్న చిన్న గృహాలలో యీ అంతర్జాతీయ విద్యార్థి బృందము అంతా ఒక సమష్టి సమాజంగా నివసిస్తున్నారు. వీరిలో నూటికి 80 మంది జర్మనులు, 20 మంది ఇతర దేశాలకి చెందినవారు. ఈ చదువుల పల్లెలో జపాను ప్రొఫెసర్ ఒకరు కూడా నివసిస్తున్నారు.

ఈగ్రామంలో ఉన్నవారంతారెండు మూడేళ్లు మాత్రమే ఉండేవారయినా, దానికి కూడా యితర గ్రామాలలాగే ఒక గ్రామ పంచాయతీ, లేక గ్రామ పరిపాలనా సమితి ఒకటి ఏర్పాటు చేశారు. ఈసమితి నెలా పదిహేను రోజులకొకసారి సమావేశమయి ఆ గ్రామానికి సంబంధించిన విషయాలు చర్చిస్తారు. కళాశాలలో ఉన్న వివిధ విద్యార్థి సంఘాలు, యీ పరిపాలనా సమితిసభ్యులనెన్నుకుంటాయి. ఏడాదికొకసారి సమితి అధ్యక్షులని ఎన్నుకుంటారు. ఇతడు ఆ గ్రామంలో ప్రతి సంవత్సరం ఏర్పడే భాళీ ఇళ్లు ఎవరికి ఇవ్వాలన్న విషయం నిర్ణయిస్తాడు. ప్రతి సంవత్సరం చదువు పూర్తి అయి కొంత మంది వెళ్ళిపోతారు గనుక ఈ గ్రామంలో నూటికి 20 ఇళ్లు సుమారు భాళీ అవుతాయి.

ఈపదుసమితిఅధ్యక్షులుగా, ఘానా నుంచి వచ్చిన ఆఫ్రికన్ విద్యార్థి కోజే కుడియాబర్‌నిఎన్నుకున్నారు. ఇతడు. ఆ గ్రామంలో చేర్చుకునేవారిని ఇంటర్వ్యూ చేసి చేర్చుకుంటామని తెలియచేశాడు. అంతేకాక యీ గ్రామానికి సంబంధించిన అనేక ఇతర విషయాలు కూడా సమితిసలహాతో ఇతడు అమలు పరుస్తాడు.

గ్రామం ప్రశాంతంగా ఉండడానికి విద్యార్థుల చదువు నిరాటంకంగా సాగడానికి, ఇతడు చర్యలు తీసుకుంటారు. నగర వాసుల ఆనంద వినోదాలకి, విద్యావసరాలకి కావల్సిన ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తాడు. చరిత్రాత్మకమైన ప్రదేశాల పర్యటనకు, సంగీతసాహిత్య క్రీడాకార్యక్రమాలకి తగుప్రోత్సాహమిస్తాడు. ఎవళ్ళయి వంతుల మందిఇర్మనులు యీ గ్రామంలో సభ్యులయినా, వారు సమర్థులైన అన్యదేశాలవిద్యార్థులుంటే వారినిప్రోత్సహిస్తారు. ఈపదు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా యెన్నుకోబడిన కోజే కుడియోబర్ చదువులోనే కాక సంగీతంలోనూ, వంటచేయడములోనూ, చాలా నైపుణ్యం సంపాదించి గ్రామస్థుల మన్ననపొందిన వ్యక్తి.

భారత సైనిక జనరల్‌ల సమర్థత అనుభవం

పట్నాయక్ ప్రకటనపై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారత జనరల్‌లు చాలా అనుభవజ్ఞులు సమర్థులని రక్షణ మంత్రి చ్యవన్ నేడు లోకసభలో ప్రకటించారు.

లోకసభలో సభ్యులువేసిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ భారత చైనా సైనిక జనరల్‌ల పోల్చి చెప్పడం సరియైనది కాదన్నారు.

ఈ మధ్య ఢిల్లీ విశ్వవిద్యాలయంలో నిదేశ వ్యవహారాల ముఖ్యాంగ ప్రత్యేక అధికారి (ఒరిస్సా ముఖ్యమంత్రి పట్నాయక్ భారత సైనిక జనరల్‌లకన్నా చైనా జనరల్‌లు సమర్థులని చేసిన ప్రకటనలు హేంబారువా ప్రభుత్వ దృష్టికితెచ్చి చైనా సైనిక జనరల్‌ల స్థాయికి మన సైనిక జనరల్‌ల సామర్థ్యాన్ని పరిశుద్ధం పెంచడానికి ఏ చర్యలు తీసుకొంటుందని ప్రశ్నించారు. స్పీకర్ ఈ ప్రశ్నయొక్క భూమికను నిరాకరించిన తర్వాత రక్షణ మంత్రి చ్యవన్ మన సైనిక జనరల్‌లు సమర్థులు అనుభవజ్ఞులని అన్నారు. మహావీరత్యాగి భారత సైనిక నాయకులు చైనా సైనిక జనరల్‌లతో పోల్చడం అనుచితమని ఇట్టి ప్రకటనమ రక్షణ మంత్రి ఖండించాలని ఇది మన సైనిక జనరల్‌ల అగౌరవపరచేదిగా ఉన్నదన్నారు. త్యాగి అభిప్రాయాన్ని సర్దార్ కపూర్ సింగ్ సమర్థించారు. దీనిపై రక్షణ మంత్రి చ్యవన్ ఈ విధంగా పోల్చడం సరికాదన్నారు.

ఎస్. హన్సదా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చ్యవన్ మనకు సైనికాధికారుల కొరత ఉన్నమాట నిజమేనని ఇట్టి కొరత సైనిక వ్యవస్థ పునర్ నిర్మాణం క్రొత్త విభాగాల ఏర్పాటువల్ల ఏర్పడిందన్నారు.

సైనిక అధికార్ల కొరతను పూరించడానికి ఎమర్జెన్సీ కమిషన్‌ల మంజూరు చేయడం, క్రొత్త ఉద్యోగుల ఏర్పాటు, రిటైరయిన సైనికాధికార్ల తిరిగి సైన్యంలోకి తీసుకొనుట లేక రిజర్వులో ఉంచుకొనుట 55 ఏండ్లనుండి 57 సంవత్సరాల వయస్సు వరకు ఉద్యోగంలో ఉంచుటలాంటి చర్యలు అనుసరింపబడుతున్నాయని వివరించారు చ్యవన్.

ఎమర్జెన్సీ కమిషన్లు క్రింద ఇప్పటి వరకు నాల్గువందల అధికార్లు సెలక్టు చేయబడినారని ఈ సెలక్షన్‌లో మత ప్రాంతీయ వివక్షతలకు తావు ఇవ్వబడలేదని సైనిక ర్యాంకులలో ప్రమోషన్ల శాతంగూడా 17 నుండి 24 శాతం చేయబడిందని రక్షణ మంత్రి సూచించారు. నేఫాలో ఈ మధ్య జరిగిన పోరాటంవల్ల గడించిన అనుభవం దృష్ట్యా సైనిక అధికార్ల సంఖ్య పెంచేయడం చర్యలు తీసుకొనబడుతున్నాయా? అని ఎ. సి. సైన్ ప్రశ్నించగా అవునని చ్యవన్ సమాధానమిచ్చారు.

అస్సాంలో ఖడ్గ మృగాల బెడద

మంగళ్‌వాయి సబ్ డివిజన్‌లో ఇద్దరి మృతి

తేజ్‌పూర్, ఏప్రిల్ 22

మంగళదాయి పట్టణంవద్ద ఖడ్గ మృగం ఒకరిని కలైగామ్‌వద్ద మరొకరిని సొడిచి చంపివేసింది.

మంగళదాయి పట్టణంవద్ద ఈ ఖడ్గ మృగానికి గురై ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేర్చబడినారు.

చమగురిచార్ ప్రాంతమును ఈ మృగాల వెడగొట్టడానికి చర్యలు తీసుకొనబడుతున్నవి. వీనివల్ల పశువులకు పంటలకు నష్టం కల్గుతుంది.

మచిలీపట్నంలో జనసంఘ వార్షికసభలు

హైద్రాబాదు, ఏప్రిల్ 22

జనసంఘ ఆరవ వార్షిక మహాసభ వచ్చే నెల 4, 5 తేదీలలో మచిలీపట్టణంలో జరుగుతుంది. శ్రీయుతులు అటల్ బిహారీ వాజ్‌పాయ్, యం. పి; జగన్నాథరావు జోషీ ప్రభృతులు, అఖిల భారత జనసంఘ కార్యదర్శి మహావీరభరు హాజరు కాగలరని సభలకు వెయ్యి మంది ప్రతినిధులుగా హాజరవుతారని వంద మంది ప్రముఖులుప్రత్యేక ఆహ్వానితులుగా సభలలో పాల్గొంటారని భావించబడుచున్నది. మహాసభ సందర్భంలో మహిళా సమ్మేళనం రైతుల సభ ఏర్పాటు చేయబడ్డాయి.

రేడియో లైసెన్సు ఫీజుల పద్ధతికి శ్రీ తెన్నేటి విమర్శ

ఆంధ్ర శ్రోతల సంఘ వార్షిక సమావేశం

హైద్రాబాదు, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ రేడియో శ్రోతల సంఘం వార్షికసమావేశానికి నిన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం [ఎం.ఎల్.ఏ] అధ్యక్షతవహిస్తూ రేడియో లైసెన్సు ఫీజు పద్ధతిని విమర్శించారు.

ఏటా 5 కోట్లు అంటే గంటకు ఆరువేల చొప్పున శ్రోతల ధనం ఆలిండియా రేడియోకు లభిస్తున్నది. అటువంటప్పుడు అందరినీ మెప్పించే కార్యక్రమాలు ప్రసారంచేయాల్సిన బాధ్యత రేడియోవ్యవస్థకుఉన్నదని శ్రీ తెన్నేటి అన్నారు. రోజుకు పదిగంటలపాటు ప్రసారాలుంటున్నప్పుడు ఒక్కగంట ప్రతిపజ్ఞాలకోసం అనధికార కార్యక్రమాల ప్రసార సమయముగా కేటాయించడం సబబని ఆయన సూచించారు.

రాష్ట్రానికి ఎక్కువ శక్తిమంతమైన ట్రాన్స్‌మిటర్ల అవశ్యకత నాయన వక్కాణించారు.

శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు సమాచేశాన్ని ప్రారంభించారు. సమావేశము శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో జరిగింది. శ్రీ వి.వి. రాఘవాచారి [ఎం.ఎల్.సి] స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కాళోజీ నారాయణరావు, శ్రీ వీరయ్యచౌదరి ప్రసంగించారు. హైద్రాబాదు రేడియోస్టేషన్ డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి కూడా మాట్లాడారు. కార్యదర్శి డా॥ బి. రామరాజు ధన్యవాదాలర్పించారు.

అనంతరం శ్రీమతి టి. టి. సీతా సంగీతకచేరి జరిగింది.

రాష్ట్రం అంతటా దాదాపు 4 కోట్ల 34 లక్షల రక్షణ నిధి వసూలు

హైద్రాబాద్, ఏప్రిలు 22

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాలనుండి అందిన సమాచారం ప్రకారము ఏప్రిలు 19 వ తేదీ వరకూ సేకరించబడిన జాతీయ రక్షణ నిధి మొత్తము రు. 49999449 అని ఒక ప్రభుత్వ ప్రకటలో వెల్లడించబడింది.

ఇటీవల విడుదల చేయబడిన "బ" బాణీల అమ్మకం చేస్తారు. 15 లక్షలు లభించాయి. నేరుగా ప్రధాన మంత్రికి పంపబడిన మొత్తం రు. 3066696 ఉంది.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద 1-6-63 నుండి రెండు సంవత్సరములకు సైకిల్ స్టాండ్ నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రిజిస్టర్డు పోస్టు తిరుగు రసీదుతో డివిజనల్ సూపరింటెండెంట్ (రెసిడెన్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదుకు పంపుచు సీలుచేసిన కవరుపైన "సికింద్రాబాదు వద్ద సైకిల్ స్టాండ్ కంట్రాక్టుకు టెండర్" అని పేర్కొని యీ కార్యాలయమునకు 8-5-1963 లోపున అందునట్లు పంపవలెను.

టెండర్లు డివిజనల్ రెసిడెన్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయములో 10-5-1963 సా॥ 2-30 గం॥ తెరువబడును.

పూర్తి వివరములను సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ స్టేషన్ సూపరింటెండెంట్ లేక డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారిలో సంప్రదించవలెను.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారతాధ్యక్షుని తరఫున సికింద్రాబాద్ అన్‌రిజర్వ్‌డ్ పార్సిల్ ఆఫీసు నోటీసు బోర్డుపైన ప్రకటించిన జాబితాప్రకారం, సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో హక్కు లేనట్టివి, ఎవరికి సంబంధించనట్టి వస్తువులు ఇండియన్ రైల్వేలచట్టం. 55&56 సెక్షన్ల ప్రకారం 19-5-1963 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును. వేలమునకు గల వస్తువులు సరైన రకము నాణ్యత గలవని నిరూపించుటకు రైల్వే అధికార్లు బాధ్యత వహించరు. మరియు వేలమునకు వున్నట్టి వస్తువులను నిలిపివేయుటకు హక్కుగలిగి యున్నారు. వేలములో అమ్మకమునకు గల వస్తువులను 18-5-63 శనివారం ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ సా॥ 2-0 నుండి 5-0 గం॥ తనిఖీ చేసుకోవచ్చును.

భారతావని సరిహద్దుల రక్షణకు యువకులు నడుంకట్టాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

స్వతంత్ర భారతావని సరిహద్దుల రక్షణకు, భౌగోళిక సంఘటితత్వ పరిపోషణకు దేశయువలు నడుముకట్టాలని కాంగ్రెస్ అధ్యక్షులు డి.సంజీవయ్య పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ కోరారు.

రోహతక్‌లో నిర్వహించబడుతున్న అఖిలభారత యువజన శిక్షణ శిబిరంలో తర్ఫీదు పొందుతున్న యువకులఉద్దేశించి మాట్లాడుతూ ఆ ఇద్దరునాయకులు చైనా దురాక్రమణ కాంక్షవల్ల ఏర్పడే ఎట్టిపరిస్థితులనైనా ఎదుర్కొనడానికి యువకులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.

ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్న వందమంది యువకులు తమతమ రాష్ట్రాలలో పౌరరక్షణ శిక్షణ శిబిరాలనిర్వహిస్తారు.

ఈ నెల 30వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూగూడా ఈకార్యాలయంలో ప్రసంగిస్తారు. కేంద్రహోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, ముదేరార్జీశాయి, జి.ఎల్.నందా, వై. చవన్, బక్షి గులాంమహ్మద్ గూడా తర్వాత శిక్షణపొందు అభ్యర్థులకు తమ సందేశాలు ఇస్తారు.

రోహతక్‌లో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పర్చడానికి కారణాల వివరిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య రోహతక్‌కు చాలామంది. వీరులు సృష్టించినదని నేఫా లడక్‌లలో ఈ వీరులు వలువురుపోరాడి తమప్రాణాలు అర్పితంచేసి క్రొత్త చరిత్రనుసృష్టించారని అన్నారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 41412 (42262)

హైద్రాబాద్, ఏప్రిల్ 22
(స్పాంటల్ ధరలు)

(స్పాంటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకులు బియ్యం	50-00 52-00
గుజ్జలు	50-50 53-00
నెం 19 నెంబర్లు	49-00 51-00
దొడ్డు బియ్యం	48-00 50-00
బసంగి	47-00 49-00
నానకరాలు	50-00 53-00
బంగారు తీగెలు	60-00 62-00
గొల్లెడ బియ్యం	43-00 46-00
24 నెంబర్లు	65-00 67-00
ఎస్. కె. కె. బియ్యం	63-00 65-00
కొత్తసాంబర్లు	52-00 58-00
పాత సాంబర్లు	60-00 75-00
కుసుమ బియ్యం	54-00 59-00
పచ్చజొన్నలు	33-00 35-00
చట్టిజొన్నలు	29-00 34-00
తెల్లజొన్నలు	45-00 50-00
పసుపు	110-00 125-00
కందులు పెదవి	60-00 64-00
కందులు చిన్నవి	55-00 62-00
మినుములు	70-00 73-00
సెనగలు	42-00 43-00
పెసలు	44-00 47-00
ఉలవలు	29-00 32-00
బెల్లం	70-00 80-00
మిరపకాయలు	180-00 260-00
చింతపండు	60-00 90-00
ఉల్లిగడ్డ	14-00 17-00
యెల్లిగడ్డ	55-00 65-00
తెల్లనువ్వులు	85-00 110-00
ఆముదాలు	52-00 56-00
ధనియాలు	48-00 53-00
కుసుములు	40-50 42-00
ఇలాతి పల్కు పెద్దది	91-00 93-00
ఇలాతిపల్కు చిన్నది	68-00 70-00
జన్సి గోధుమలు	60-00 66-00
శర్బతి గోధుమలు	52-00 54-00
కంది పప్పు పెద్దది	70-00 80-00
కంది పప్పు చిన్నది	62-00 68-00
సెనగ పప్పు	52-00 54-00
మినుప పప్పు	98-00 101-00
పెసరపప్పు	65-00 67-00
ల్కు నూనె 10కిలో	16-12 16-25
కల్లిపిండి	22-00 23-50
అనుములు	36-00 40-00
పత్తిగింజలు	

బ్యాంకును మోసపుచ్చాడన్న అభియోగంపై జైలుశిక్ష

హైద్రాబాద్, ఏప్రిల్ 22

ఇండియన్ బ్యాంకును మోసం చేశాడనీ, మరో రెండు కేసులలో ఫోర్జరీ చేశాడన్న అభియోగంపై జనగామలోని నియ్యం మిల్లు ప్రొప్రయిటర్ లక్ష్మీనారాయణకు అసిస్టెంట్ సెషన్సు జడ్జీ శ్రీ సి. వి. అవధాని మొత్తం 6 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

ఆత్మకూరు వద్ద తుఫాను తాకిడి

1500 ఎకరాల్లో పంటలు, తోటలు నాశనం

నెల్లూరు, ఏప్రిల్ 22

నిన్న సాయంత్రం 45 నిమిషాల పాటు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఈదురుగాలి, వడగండ్ల వాన సంభవించి 1500 ఎకరాల భూమి మీద పంటలు చెడిపోయాయి. అనేక గుడిసెలు కూలిపోయాయి. అరటి తోటలు, తమలపాకు తోటలు నాశనమయ్యాయి.

మునిసిపల్ అధికారుల సమావేశం వాయిదా

హైద్రాబాద్, ఏప్రిల్ 22

స్థానిక పరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్యకు పుత్ర వియోగం కలిగిన కారణంగా, మే 3 వ తేదీన జరుగవలసిన మునిసిపల్ అధ్యక్షులు, కమిషనర్లు, ఆరోగ్య శాఖాధికారులు, మునిసిపల్ ఇంజనీర్ల, సమావేశం వాయిదా పడింది. తిరిగి సమావేశమయ్యే తేదీ తర్వాత ప్రకటిస్తారు.

జోర్డాన్‌లో హుసేన్ రాజు వ్యతిరేక ప్రదర్శనలు

పెక్కుచోట్ల పలువురి అరెస్టు

కైరో, ఏప్రిల్ 22

జోర్డాన్ అంతటా నిన్న హుసేన్ రాజుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయని కైరో రేడియో ప్రకటించింది.

జోర్డాన్‌లోని పెక్కు ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడి కర్ఫ్యూ అమలు పరచబడుతున్నదట.

డెమాస్కస్ నుండి అందిన వార్తల ప్రకారం జోర్డాన్ నూతన ప్రధాని హుసేన్ ఇబ్నో నాసర్ ప్రదర్శకులపై తీవ్రచర్యలు తీసుకొనమని ఆదేశాలు ఇచ్చారట. ఇప్పటికే జోర్డాన్‌లో చాలాచోట్ల పలువురు అరెస్టు చేయబడినారట.

అత్యుత్తమ వినోదము, ఇంపైన సంగీతము నిచ్చు ఉత్తమ గాథా చిత్రం

26-4-63 శుక్రవారం

మ॥ 12-30 గం. విడుదల



నవకేతన్ సమర్పించు:

తేరే ఘర్ కే సామ్నే

తా: దేవానంద్, నూతన్, ప్రవీణ్‌చౌదరి, రషీద్‌ఖాన్, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.

లిబర్టీ జబీర్‌బాగ్ | **ప్రకాశ్** ముగల్‌ఘాట్ | **మనోహర్** సికింద్రాబాద్

మూడు థియేటర్లలో నేడు ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయముల యందు అడ్వాన్సు బుకింగ్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు :
12-30, 3-30, 6-30, 9-30.

—జాలా జీ పిక్చర్స్ రిలీజ్.

నేడే 2-30గం॥ మ్యాట్నీతో ప్రారంభం

సాగర్ టాకీస్ - హయత్‌నగర్

ఎన్నడూ యీ తరహా విశేష చిత్రమునుచూచి యుండరు.

శ్రావ్యమైన పాటలు, ఇంపైన సంగీతం, చక్కని సన్నివేశములుగల అత్యుత్తమ చిత్రం

★ ★

ఎవరు దొంగ?

మీ అభిమాన అందాలరాజు బి. సరోజాదేవిని చూడండి

ఉదయకుమార్, వీరప్ప మొదలగువారు గలరు.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30. 6-00, 9-30

—ఉదయశ్రీ విడుదల

ప్రకటన

కావలెను

ప్రజారోగ్యశాఖ, ఆంధ్రప్రదేశ్.

1963 జూలై 1 వ తేదీ నుంచి ఆరంభమగు ఇంటిగ్రేటెడ్ మిడ్‌వైఫరీ హెల్తు విజిటర్ల ట్రెయినింగు కోర్సులో శిక్షణ పొందటానికి, నిర్ణీత ఫారాలలో అభ్యర్థినుల వద్ద నుంచి దరఖాస్తులు కోరబడుతున్నాయి. దరఖాస్తులు 1963 మే, 31 వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదులోని నిలోఫర్ హెల్తు స్కూలు, విశాఖపట్నంలోని హెల్తు విజిటర్ల ట్రెయినింగు స్కూలు సూపరింటెండెంట్లకు చేరునట్లుగా పంపాలి.

1. అభ్యర్థినులకు వుండవలసిన కనిష్ఠ విద్యాయోగ్యతలు. — మెట్రిక్యులేషన్, లేక దానితో సమానమైన ఇతర పరీక్షకాని ప్యాసులయి వుండాలి.
2. వయస్సు. — 17 ఏండ్లు నిండివుండాలి. 1963 జూలై 1 వ తేదీ నాటికి 27 ఏండ్లకు లోపుగా వుండాలి.
3. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినపిమ్మట హెల్తు విజిటరుగా నియామకం జరిగి నప్పుడు ఇచ్చే జీతం స్కేలు. — రు. 125-180, ఎప్పటికప్పుడు వర్తించే మామూలు అలవెన్సులతో పాటు.
4. శిక్షణ పొందు కాలంలో ప్రతి అభ్యర్థినికీ నెల 1 కి రు. 60/- తొలుచున్న స్టయిపెండు ఇవ్వబడుతుంది. అంతేగాక, శిక్షణ పొందడానికి అవసరమైన ఉచిత వసతి, ఇతర సౌకర్యాలు కూడా కల్పించబడుతాయి.
5. శిక్షణ కోర్సులలో చేరదలచుకున్న అభ్యర్థినులు నిర్ణీత దరఖాస్తు ఫారములకొరకు పైన 1 వ పేరాలో పేర్కొన్న ఆయా హెల్తు స్కూళ్ల సూపరింటెండెంట్లకు వ్రాస్తూ, 15 నయాపైసల తపాలా బిళ్ల అతికించిన కవరుపైన స్వంత చిరునామా వ్రాసి, దానిని జతపరచి పంపాలి. (కవరు 9 అంగుళములు పొడవు వుండాలి.) దరఖాస్తు ఫారం ఖర్చుగాను ఒకరూపాయను మనియార్డరుద్వారా సంబంధిత హెల్తుస్కూలు సూపరింటెండెంటు పేరుతో పంపాలి.
6. అభ్యర్థినులు, వారికి తెలియజేయబడు స్థలములో నిర్ణీత తేదీ నేరుగు తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకొరకు సెలెక్షన్ కమిటీ ముందు హాజరుకావాలి.
7. ఇంటర్వ్యూ తేదీలు దిగువ పేర్కొనబడినాయి:-
   1. నిలోఫర్ హెల్తుస్కూలు, హైద్రాబాదు: — 1963 జూన్, 4, 5 తేదీలలో ఉదయం 10-30 గంటలకు.
   2. హెల్తు విజిటర్ల ట్రెయినింగుస్కూలు విశాఖపట్నం — 1963 జూన్ 11, 12 వ తేదీలలో ఉదయం 10-30 గంటలకు.
8. ఎన్నుకోబడిన అభ్యర్థినులు శిక్షణ కాలంలో ఏదైనా ఫర్నిచరు లేక వంటపాత్రలు నష్టమయితే అందుకుగాను సంబంధించిన స్కూళ్ల సూపరింటెండెంట్ల వద్ద రు. 30/- లు డిపాజిటు చేయాలి. భోజనవసతికి రు. 40/- లు అడ్వాన్సు డిపాజిటు కట్టాలి.

(సం) గులాం అహమద్,
ప్రజారోగ్యశాఖ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు.

టెండర్ నోటీస్

స్టేటు బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

ఒక నెలలోపు రు. 6,000/- ఖరీదుకు "స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ హెడ్డాఫీసు" భవన నిర్వహణకు రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 25-4-1963 సా॥ 2-30 గం॥ లోపు అందునట్లు పంపవలెను. మరియు దిగువ పంతకం చేసినవారికి కోరబడిన డిపాజిట్ రు. 200/- నగదు లేక డ్రాఫ్టు చెల్లించి రసీదు టెండరుతో జతపరుచవలెను. టెండరు షెడ్యూళ్లు షెడ్‌స్టాకు మరియు స్టేషనరీశాఖ ఆవరణ, ప్రధాన కార్యాలయం హైద్రాబాద్- (ఆం-ప్ర) నుండి రు. 1/- చెల్లించి పొందవచ్చును.

(సం) చీఫ్ అకౌంటెంట్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
హెడ్డాఫీస్: గన్‌ఫౌండ్రీ:
తేది. 10-4-1963.

Edited printed and Published by N. Jaganathan Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A P.)